



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం 01-12-2025 పేజీలు : 16


# పసికందుల మృత్యుఘోష!



2వ పేజీలో







# పసికందుల మృత్యుఘోష

- మానవత్వాన్ని మంట గలుపుతున్న మాతృమూర్తులు..
- బొడ్డూడకముందే పొత్తిళ్లకు దూరమవుతున్న చిన్నారులు
- ఇప్పటికే మురికి కాలువల్లో అనేక మృతదేహాలు లభ్యం
- పుట్టిన వారిని వదిలించుకునే కొందరి ప్రయత్నాలు
- కొనసాగుతున్న వరుస ఘటనలు
- ఇటీవల తాటి చెట్ల పాలెంలో శిశువు శరీర భాగాలు
- తాజాగా శివాజీ పాలెంలో మరో శిశువు మృతదేహం
- ఈ నగరానికి ఏమైంది..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో ఇటీవల హృదయ విదారకర సంఘటనను చోటు చేసుకుంటున్నాయి.సభ్య సమాజం తలదించుకునే విధంగా ఈ ఘటనలు ఉండటం జరుగుతుంది.తల్లి పొత్తిళ్లలో ఉండవలసిన పసికందులు నడిరోడ్డుపై మృతదేహాలుగా కనిపిస్తున్నాయి.చెత్తకుండీలలోను, మురుగు కాలవలోను,చెత్త కుప్పల లోను, నగర శివారు ప్రాంతాలలోనూ మృత శిశువుల ఎక్కువగా కనిపిస్తున్నారు.కొన్నిచోట్ల మృతి చెందిన పసి కందులు కనిపిస్తూ ఉండగా, మరికొన్ని చోట్ల ప్రాణాలతో ఉన్న పసికందులు కనిపిస్తున్నారు.మాతృ విలువలకు ఇది మాయని మచ్చగా కనిపిస్తుంది.ఇటీవల తాటి చెట్ల పాలెం పాలెం మురుగు కాలువలో శిశువు తల భాగం తప్ప మిగతా శరీర భాగాలు ముక్కలుగా పడి ఉండటం స్థానికంగా సంచలనం రేపింది.తల భాగం దొరకకపోవడంతో కేసు విచారణలో కొంచెం జాప్యం జరుగుతుంది.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తూ ఉన్నారు.ఇదిలా ఉండగా నగరంలో ఇటువంటి ఘటన మరొకటి చోటు చేసుకుంది.ప్లాస్టిక్ కవర్లో పసికందు మృతదేహం విశాఖ నగర వాసులను ఆందోళనకు గురి చేసింది.ఓ మాతృమూర్తి పేగు బంధాన్ని మరచి కన్న బిడ్డను రోడ్డుపై పడేసింది. ఈ ఘటన ఆదివారం విశాఖ జిల్లా మద్దిలపాలెం శివాజిపాలెంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జీవీఎంసీ 22వ వార్డు శివాజిపాలెం ప్రాంతంలో నెలలు కూడా నిండని పసికందును ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ప్లాస్టిక్ కవర్లో చుట్టి రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. కవర్లో ఉన్న శిశువు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

### నగరంలో వరుస ఘటనలు..

మానవత్వం మంటగలుస్తోంది.బోడ్డూడక ముందే పొత్తిళ్లకు దూరమై పక్షానికో పసికందు రోడ్డు పాలవుతోంది. ఈ ఉదంతాల వెనుక సామాజిక,ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా వీధుల పాలవుతున్న వారిలో కొందరు బతికి బట్టకడుతుండగా..వీధి జంతువుల బారినపడి ప్రాణాలు వదులుతున్న సంఘటనలూ ఉన్నాయి. నగరంలో వివిధ కారణాలతో రోడ్డు పాలవుతున్న పసిగుడ్డుల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువగా ఉంటున్నారు.ఆడపిల్ల అంటే చులకన భావన, భారం అనే ఉద్దేశం ఇప్పటికీ అనేక మందిలో ఉంది. కాస్త వైద్యపరమైన అవగాహన కలిగిన వారు గర్భస్థ దశలోనే స్కానింగ్ తదితరాలను ఆశ్రర్నుంచడం ద్వారా పుట్టబోయేది ఎవరో తెలుసుకుంటున్నారు. ఇలాంటి పరీక్షలను ప్రభుత్వం నిషేధించిన 'డిమాండ్'ను బట్టి జరుగుతూనే ఉన్నాయి. అలా పుట్టబోయే వారి వివరాలు తెలుసుకుంటున్న వారిలో అనేక మంది గర్భస్రావం వంటి వాటి వైపు మొగ్గుతూ భ్రూణ హత్యలు చేస్తున్నారు. ఇలాంటి పరిజ్ఞానం లేని దిగువ మధ్య తరగతి, కింది తరగతులకు చెందిన వారు బిడ్డ పుట్టే వరకు ఆగి ఆపై ఆడపిల్ల అయితే వీధుల పాలు చేస్తున్నారు.రోడ్డు పాలవుతున్న ఆడశిశువులతో పోలిస్తే మగ శిశువుల సంఖ్య 5 శాతం కూడా ఉండట్లేదు.

### కారణాలు అనేకం...

మాతృత్వాన్ని మరిచి పుట్టిన బిడ్డల బొడ్డూడక ముందే నడిరోడ్డుపై వదిలేయడానికి అనేక కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. సామాజిక నేపథ్యం,ఆర్థిక కారణాలు, కుంటుంబ పరిస్థితులు వీటన్నింటి ప్రభావం ఉందని వివరిస్తున్నారు.ఆడపిల్లలను వదిలించుకోవాలనే భావన ప్రధాన కారణంగా ఉంది. దీంతో పాటు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక, భార్యాభర్తల మధ్య స్పర్ధలు, సక్రమంగా లేని కుటుంబ నేపథ్యాల కారణంగానూ మాతృత్వాన్ని మర్చిపోతున్నారు. దీనికి తోడు పుట్టిన బిడ్డలో వైకల్యాలు, గుండెకు రంధ్రం వంటి దీర్ఘకాలిక రుగ్మతలు ఉన్నప్పుడూ వారిని వదిలించుకోవాలని చూస్తున్నట్లు నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఫలానా బిడ్డ కావాలంటూ ఎదురు చూసిన తల్లిదండ్రులు ఆ ఫలితం లభించకపోయిన వదిలించుకుంటున్నట్లు చెబుతున్నారు. ఈ సమస్య నగరాల కంటే దాని చుట్టుపక్కల విస్తరించి ఉన్న గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉంటోందని వివరిస్తున్నారు.

### హృదయాలను కదిలించే సంఘటనలు..

కామాంధుల చేతిలో బలైన యువకులకు పుట్టిన పిల్లలను ఏం చేయాలో తెలియక చెత్తకుప్పలు, రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, రద్దీ ప్రదేశాల్లో వదిలేస్తున్నారు.మిగిలినవారు స్వచ్ఛందంగా శిశుగృహకు శిశువులను అప్పగించి మళ్లీ కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలా వదలించుకుంటున్న పిల్లలను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అలా వదిలేసిన పసికందులను కుక్కలు, పందులు పీక్కు తిన్న సంఘటనలు కూడా ఉన్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలు, బాలికల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నాయి. భేటీ పడావో .. భేటీ బచావో .. కల్యాణలక్ష్మి, షాదీ ముబార, బాలికల కోసం ప్రత్యేక హాస్టళ్లు, పాఠశాలలను ఏర్పాటు చేయడం. ఆడపిల్ల భారం కాకూడదనే ఉద్దేశంతో అనేక పథకాలు ప్రారంభించినా .. అవగాహన లోపంతో ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారు.

### అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం...

ఈ రకంగా వీధుల పాలవుతున్న శిశువులు పెరిగే కొద్దీ మానసికంగా ద్వేషభావాన్ని పెంచుకునే అవకాశం ఉందని మానసిక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాజంపై ఏహ్యాభావం పెరగడం, ఆలనాపాలనా లేకపోవడం ఫలితంగా పెడదారులు పట్టి అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం ఉందని అంటున్నారు. పెరిగే క్రమంలో ఎదుర్కొన్న అనుభవాల కారణంగా వీరిలో యాంటీ సోషల్ పర్సనాలిటీ డెవలప్ అవుతుందని, త్వరగా వ్యసనాలకు బానిసలు కావడంతో పాటు కరుడుగట్టిన వారిగానూ మారే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఇలా పసిగుడ్డులు రోడ్డు పాలు కావడంతో తల్లి తప్పు ఎంత ఉంటుందో... తండ్రి తప్పూ అదే స్థాయిలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### చట్టప్రకారం నేరమే..

'పసివాళ్ళును ఇలా ఏలాంటి ఆధారం లేకుండా నిర్దాక్షణ్యంగా రోడ్లపై వదిలేయడం కూడా చట్ట ప్రకారం నేరమే. వీరితో పాటు వృద్ధుల కోసం కొన్నేళ్ళ క్రితం ప్రత్యేక చట్టం వచ్చింది. దీని ప్రకారం అలా అమానుషంగా వ్యవహరించే వారికి శిక్షించవచ్చు. అయితే ఇలాంటి కేసుల్లో ఆ శిశువుల్ని వదిలేసిన తల్లిదండ్రులు ఎవనేది గుర్తిచడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని పలువురు అంటున్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి సేవలు భక్తులు వినియోగించుకోవాలి

**విశాఖ సిటీ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థము పలు సేవల్లో తీసుకున్న మార్పులను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానము కార్యనిర్వహణ అధికారి కె శోభారాణి తెలిపారు. మార్గశిర మాసోత్సవం సందర్భంగా దర్శనం , అభిషేకం ,ఇతర సేవలు బుకింగులు, ప్రసాదముల టోకెన్ల విక్రయాలు ఆన్ లైన్ ద్వారా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఆన్ లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు టిక్కెట్స్ మరియు ప్రసాదము టోకెన్లు బుక్ చేసుకొనగలరని



భక్తులకు తెలియజేయదమైనది. సదరు ఆన్ లైన్ టిక్కెట్లను అను వెబ్ సైట్ ద్వారా మరియు "మన మిత్ర" వాట్సాప్ నెంబరు 9552300009 ద్వారా బుక్ చేసుకొనవచ్చును. అదేవిధముగా భక్తులు వివిధ సేవల రుసుములను మరియు అన్నదానం, శాశ్వత పూజలు, విరాళములను క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పీ, బారత్ పే, యుపిఐ ద్వారా చెల్లించవచ్చును మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారా ఈ దేవస్థానము నందు పి ఒ ఎస్ మెషీన్లు ఏర్పాటు చేయడమైనది. భక్తులు అందరూ సౌకర్యలను సద్వినియోగము చేసుకోనవలసినదిగా కోరారు.

## 12వ వార్డులో వైసిపి ప్రత్యేక సమావేశం



**ఆరిలోవ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలోవార్డు అనుబంధ సంఘాల అధ్యక్షుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాతూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు హాజరై అనుబంధాల సంఘాల అధ్యక్షులతో మాట్లాడుతూ పార్టీకి అనుబంధ సంఘాల కమిటీలు ముఖ్యమని అధ్యక్షులు ప్రతి ఒక్కరూ వారి కమిటీలో 8 మంది సభ్యులతో కూడిన కమిటీని వేసుకోని,పార్టీకి కష్టపడే వ్యక్తులకు మాత్రమే నియమించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,బుర్రా సూర్యారావు,బంధం శీను,మొల్లి బాలకిరణ్,మొల్లి వెంకటరమణ,వార్డు అనుబంధ విభాగాల ప్రతినిధులు ఒమ్మి వెంకట అప్పారావు,కుర్రు సుజాత, బొట్ట కనకరాజు,బుడుమూరి వినోద్, తెలుగు కొండమ్మ ,ధనలక్ష్మి జేమ్స్, కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఏడువాక

**ఆరిలోవ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు లో పినకిల్ హాస్పిటల్ దగ్గర గ్రౌండ్ లో ఏ సి ఎల్ - 2 క్రికెట్ టోర్నమెంట్ షేక్ యాసీన్,దనిన జగదీష్ అధ్యర్యంలో నిర్వహించారు. ఆదివారం ఫైనల్ మ్యాచ్ లో శ్రీకాకుళం జిల్లా టీమ్ దేవ్ 11 విన్నర్ గా నిలిచారు. మ్యాచ్ రన్నెర్స్ గా ఆరిలోవకు చెందిన ఫ్రీడమ్ 11 వారు గెలిచారు. వినర్స్ కు ఒక లక్ష రూపాయలు, రన్నెర్స్ కు యాభై వేల రూపాయలు నగదు అందజేశారు.




ముఖ్యఅతిథిగా 13వ వార్డు టీడీపీ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు పాల్గొని విజేతలకు ఛాంపియన్స్ ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి ,టీడీపీ నాయకులు పారిపిల్లి రామారావు,తూర్పు ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు , జనసేన నాయకులు నీలి సన్యాసిరావు, టోర్నమెంట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న భక్తుల సౌకర్యార్థం సేవలు

**విశాఖ సిటీ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం నకు వచ్చే భక్తుల సౌకర్యార్థము దేవస్థానం అందిస్తున్న సౌకర్యాలను భక్తులు అందిపుచ్చుకోవాలని కార్యనిర్వహణాధికారి కోరారు. ఆలయంలో వసతి గదులు, దర్శనములు, అభిషేక పూజలు ఇతర సేవలు బుకింగులు అదేవిధముగా ప్రసాదముల టోకెన్ల విక్రయాలు ఆన్ లైన్ లో పొందాలని సూచించారు. ఆన్ లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు టికెట్స్, ప్రసాదమ్ టోకెన్లు బుక్ చేసుకునే భక్తులను ఆలయము వద్ద, క్యూలైన్ల లో ఎక్కువ సమయము వేచి ఉండే అవసరము లేకుండ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దర్శనం, ప్రత్యేక లడ్డు ప్రసాదాం కౌంటర్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక లైన్ ద్వార శ్రీస్వామి వారి దర్శనానికి అనుమతింపబడతారు. అన్ లైన్ టికెట్లును www.aptemples.ap.gov.in ద్వారా మరియు 'మన మిత్ర' వాట్సాప్ నెంబరు 9552300009 ద్వారా బుక్ చేసుకొనవచ్చాన్నారు. అదేవిధముగా భక్తులు వివిధ సేవల రుసములను మరియు అన్నదానం, శాశ్వత పూజలు, గోసంరక్షణ వగైరా పథకాలకు విరాలాలను క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, ఎ.టి.యం. భీం యుపి ఐ ద్వారా చెల్లించవచ్చుని చెప్పారు.

## గురజాడ జయంతి ని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

### గురజాడకి నివాళులు అర్పించిన పౌర వేదిక బృందం!




**విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:**తెలుగుభాష వికాసానికి, వాడుక భాష ప్రాచుర్యానికి ఎనలేని కృషి చేసిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించాలని,వర్ధంతి ని కూడా అదే స్థాయిలో నిర్వహించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు ఆదివారం గురజాడ అప్పారావు 110 వ వర్ధంతి సందర్భంగా గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసిన గురజాడ తాను రాసిన కన్యాశుల్కం నాటకం ద్వారా ప్రశ్నించారని సామాజిక మార్పుకోసం గురజాడ పడిన తపన సృష్టించిన సాహితీ సుమాలు తెలుగు సాహిత్యంలో అగ్రస్థానంలో ఉంటాయని అటువంటి మహోన్నత వ్యక్తి ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం తో గురజాడ సాహిత్య అభిమానులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని గురజాడ ఇంటిని ఆధునీకరించాలని గురజాడ పేరుతో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు,ప్రపంచంలో ఏ దేశం ప్రజలైనా సగర్వంగా తమ దేశం కోసం అలపించ గలిగే దేశభక్తి గేయాన్ని రాసిన మహోన్నత వ్యక్తి ఒక్క గురజాడ మాత్రమేనని అధికారంలో ఎవరున్నా గురజాడకి అన్యాయం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పౌర వేదిక బృందం తో పాటుగా రెడ్ క్రాస్ అధ్యక్షుడు కె.ఆర్.డి.ప్రసాద్,డాక్టర్ వి.ఎస్.ప్రసాద్,ప్రముఖ న్యాయవాది నాలు గేస్సుల రాజు,హెూటల్ మయూరి అధినేత బాబూరావు,పెద్దింటి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com






# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)

**- అర్జీలను మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు**

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లా లో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి



అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# నర్సీపట్నం రూరల్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాతో పటిష్ట నిఘా



**నర్సీపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** ఆదివారం నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ , రూరల్ ఎస్సై రాజారావు మరియు సిబ్బందితో ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ ప్రాంతంలో పేకాట, కాయిన్ గేమ్స్, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై.డ్రోన్ కెమెరాలతో రూరల్ పోలీసులు విస్తృత నిఘా చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మాట్లాడుతూ అమలాపురం, ఎరకన్నపాలెం, కసిరెడ్డిపాలెం, వేములపూడి, పాములవాక చివర తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో నిఘా పెట్టి ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అన్న అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, బహిరంగ మద్యపానం, కాయిన్ గేమ్స్ వంటి నేరపూరిత చర్యలు ఎక్కడైనా జరుగుతున్నట్లు గుర్తించిన పక్షంలో డ్రోన్ ఫుటేజ్ ఆధారంగా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ స్పష్టం చేశారు. ప్రజల శాంతి భద్రత కోసం ఇటువంటి నిఘా చర్యలను కొనసాగిస్తామని రూరల్ పోలీసులు వెల్లడించారు.

# యూటీఎఫ్ మండల శాఖ ఎన్నికలుఏకగ్రీవం

**నక్కపల్లి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ నక్కపల్లి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా గారా రాజబాబు, కళింగ సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నక్కపల్లిలో యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల స్థాయి కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.వెంకట్రావ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అందరూ రాజబాబు, సతీష్ ను ఏకగ్రీవంగా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డీఆర్కే శాస్త్రి, ఉపాధ్యక్షుడిగా చిరంజీవి ఎన్నికయ్యారు.

# సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి ప్రతినిధి , నవంబర్ 30, మేజర్ న్యూస్: కసింకోట మండలం బయ్యవరం గ్రామంలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ఆఖరి రోజు సందర్భంగా ఆదివారం గృహ వినియోగదారుల సదస్సు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గ్రామ ప్రజలు మరియు ఉన్నతాదికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా బయ్యవరం గ్రామం ఎంపికైన సందర్భంగా ఇంటికి సోలార్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్న తరుణంలో, ఈ గ్రామం నుంచి ప్రజలు సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వీరందరితో మరియు అధికారులతో, బ్యాంకింగ్ వారితో మాట్లాడి రుణ సదుపాయం ఏర్పాటు చేసి త్వరితగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు మరియు కూటమి నాయకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు, డిఆర్డిఏ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, బ్యాంకర్స్, వెండర్లు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వరి రైతుల్లో దిత్వా తుఫాన్ భయం

**- పొలాల్లోనే కుప్పలు పెడుతున్న వైనం**

**దేవరాపల్లి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ నేపథ్యంలో వరి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ?నెలల తరబడి పడ్డ కష్టం.. కళ్లముందు పండి, చేతికొచ్చే సమయానికి దిత్వా తుఫాను రూపంలో పెను ప్రమాదం ముంచుకొచ్చింది. అప్పులు చేసి, రాత్రింబవళ్లు కంటి మీద కునుకు లేకుండా కాపాడుకున్న వరి పైరును, కోత దశలో కురిసే వర్షం నుంచి ఎలా కాపాడుకోవాలన్న భయంతో దేవరాపల్లి మండలంలోని రైతన్నలు బిక్కుబిక్కుమంటున్నారు. గతేడాది ఇదే సమయంలో అకాల వర్షాలకు తడిసి, రంగుమారిన ధాన్యంతో పడ్డ కష్టాలు, జరిగిన నష్టాలు ఇంకా కళ్లముందే ఉండటంతో.. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి వస్తుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ?తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో, వాతావరణం కూడా శనివారం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం అంతా మబ్బులు కమ్ముకొని, ఎప్పుడైనా వర్షం కురిసేలా ఉండటంతో రైతుల గుండెల్లో దడ మొదలైంది. చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు ఇప్పుడు వారంతా హడావిడిగా పనుల్లో పడ్డారు. కోసిన పంట తడవకుండా ఉండాలంటే వెంటనే వాటిని కళ్లాలకు చేర్చాలి, లేదంటే కుప్పలుగా వేసి టార్పాలిన్లతో కప్పాలి. ?కానీ, ఈ అత్యవసర సమయంలో కూలీలు ఎవరూ దొరకడం లేదు. దీంతో చేసేది లేక, రైతు కుటుంబ సభ్యులే పొలాల వద్దకు పరుగులు తీశారు. వయసుతో



నిమిత్తం లేకుండా అందరూ కలిసి, కోసిన వరి కంకులను కట్టలుగా కట్టి, తలలపై మోసుకుంటూ హడావిడిగా ఇళ్లకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మీదున్న ఫోటోల్లో కనిపించినట్లుగా, వరుసగా తలపై గడ్డి మోపులు పెట్టుకుని వెళ్తున్న దృశ్యాలు, ప్రకృతితో రైతులు చేస్తున్న పోరాటాన్ని కళ్లముందు నిలబెడుతున్నాయి. ఎక్కడ చూసినా, కుటుంబ సభ్యులంతా కలిసి ఆదరాబాదరాగా వరి కుప్పలు వేయడం, వాటిని తడవకుండా కప్పేందుకు తిప్పలు పడటమే కనిపిస్తోంది. పడిన కష్టాన్ని కాపాడుకునే ఈ పరుగులో, రైతు గుండె నిండా భయం, కష్టం తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. ప్రభుత్వం స్పందించి, వెంటనే సహాయక చర్యలు చేపట్టి, నష్టపోకుండా ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.దేవరాపల్లి మండలంలో 10400 ఎకరాలలో వరి సాగు జరిగిందని, 30 శాతం మేర కోతలు పూర్తయ్యాయని మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎల్. వై. కాంతమ్మ తెలిపారు.

# అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**: జనసేన నాయకులు**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని జనసేన నాయకులు అన్నారు.ఆదివారం జనసేన పార్టీ కార్యాలయం నుండి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ, అనకాపల్లి పట్టణం 83 వ వార్డులో 3 మంది లబ్ధిదారులకు గాను 1,41,700/- రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి సూచనల మేరకు ఆయా వార్డుల కూటమి నాయకుల చేతుల మీదగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ 16 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపి, భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రివర్యులకు మరియు కొణతాల



రామకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాంకీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణం వివిధ వార్డుల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి పైపులు తరలింపు పై విచారణ



**రావికమతం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో కన్నంపేట పంచాయతీకి చెందిన త్రాగునీటి పైపులు అక్రమ తరలింపు పై సోమవారం విచారణ చేపట్టనున్నామని డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా త్రాగునీటి పైపులు తరలింపు శీర్షిక ఆదివారం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన కథనంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డిపిఓ మౌఖిక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు సోమవారం విచారణ చేపట్టనున్నామన్నారు.




## స్మశానం లో బోరు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన

**తెర్లాం, నవంబరు 30 (మేజర్ న్యూస్) :** మండలంలో గల చుక్కవలస గ్రామ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించేటప్పుడు నీటికొరత వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ యువత ఎమ్మెల్యే బేబీ నాయన ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆయన వారి కోరిక మేరకు ఆదివారం ఆయన తమ సొంత నిధులు వెచ్చించి బోరు వేయించారు. ఇచ్చిన మాట ప్రకారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్. వి.ఎస్. కె.కె.రంగారావు (బేబి నాయన) బోరు ఏర్పాటు చేసినందుకు ఆ గ్రామ ప్రజలు యువత ధన్య వాదాలు తెలిపారు.



# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### – నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి – సందడిగా జనసేన పార్టీ ఆత్మీయ కలయిక




**నెల్లిమర్ల, నవంబరు 30, మేజర్ న్యూస్ :** నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి నగర వనంలో ఆదివారం జనసేన పార్టీ జిల్లాస్థాయి ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యకర్తల బాధ్యత అని చెప్పారు. జనసేన పార్టీ నాయకులు లోకం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్న జనసేన సిద్ధాంతాలను పాటిస్తూ, ప్రజలకు సేవ చేసే దిశగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు చనమల్లు వెంకటరమణ, కొవ్వాడ సర్పంచి కోట్ల రఘు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, జమ్మి రాజు, కరుమజ్జి గోవిందరావు, యడ్ల గోవిందరావు, నెల్లిమర్ల నగరపంచాయతీ రవ్వానాని, అప్పికొండ రవికుమార్, జనా ప్రసాద్, ఎంఎం నాయుడు, గంటా సత్యనారాయణ, ఎఎంసి వైస్ చైర్మన్ బాసి దుర్గ తదితరులను దుశ్శాలువతో సత్కరించారు. జనసేన పార్టీ జిల్లా స్థాయి ఆత్మీయ కలయిక కార్యక్రమానికి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.



## తెలుగు సాహిత్యానికి వెలుగు జాడ– మన గురజాడ



**బొబ్బిలి, నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** మహాకవి గురజాడ తెలుగు భాషకు, వ్యవహారిక భాషా సాహిత్యానికి వెలుగు బాట వేసిన మహా నీయుడని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జెసి రాజు అన్నారు. ఆదివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో కారుణ్య ఫౌండేషన్ మరియు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో లైబ్రేరియన్ స్వర్ణ కుమారి గురజాడ అప్పారావు 110 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అధితిగా పాల్గొన్న కారుణ్య సంస్థ చైర్మన్ జె.రాజు గురజాడ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం గురజాడ రాసిన దేశ భక్తి గేయం దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్న గేయాన్ని ఆలపించారు. అనంతరం జెసి రాజు మాట్లాడుతూ తన రచనల ద్వారా ఆనాటి దూరాచారాలను ఖండిస్తూ సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప కవి గురజాడ అని అన్నారు గురజాడను స్మరించుకోవటం తెలుగువారిగా మన బాధ్యతన్నారు. అనంతరం గ్రంథాలయ విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించి నందుకు లైబ్రేరి యన్ స్వర్ణ కుమారిని కారుణ్య సభ్యులు, పాఠకులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కారుణ్య ప్రతినిధులు రమేష్, రామకృష్ణ, చిన్నా రావు ,జి సిహెచ్ జి శర్మ, అర్ ఎన్ రాజు, సోమేశ్వర రావు పాఠకులు పాల్గొన్నారు.

# పాటకు పట్టాభిషేకం : పల్లి నల్లనయ్య

### – అందుకే అరుదైన పురస్కారం




**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 30: మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్యంలో అగ్రగణ్య గేయ రచయితల్లో ఒకరైన విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్యకు అరుదైన పురస్కారం లభించింది. మన తెలుగు అమెరికా సంఘం ఆధ్వర్యంలో ఐడల్ గంధర్వ జాతీయ, అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సాహిత్యం, ఉత్తరాంధ్ర వాడుక భాష, పౌరాణిక పద్య,నాటక ప్రాభవానికి విశేష సేవలు అందిస్తున్న నల్లనయ్యను విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మన తెలుగు అమెరికా సంఘం రథసారథి దామి గేదెల, న్యూజెర్సీ సాయి దత్త పీఠం నిర్వాహకుడు రఘు శర్మ, ప్రవీణ్ గూడూరి ఘనంగా సత్కరించారు. న్యూజెర్సీలోని సాయి దత్త పీఠంపై,తెలుగు కళాసమితి న్యూజెర్సీ దీపావళి సంబరాలపై నల్లనయ్య రాసిన ప్రత్యేక గీతాలను ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా రామదాసుపేటలో పల్లి అప్పయ్య,లక్ష్మీనారాయణమ్మ దంపతులు పుత్రుడైన నల్లనయ్య ప్రసిద్ధ దేవాలయాల స్థల పురాణాలు, పౌరాణిక పద్య నాటక ప్రాభవం, కళాకారుల ఔన్నత్యం గురించి ఎన్నో పాటలు రాశారు. ఉత్తరాంధ్ర యాస భాషలో చిరస్థాయిగా నిలిచిపోయేలా రచనలు చేసిన నల్లనయ్య సాహిత్య అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అందుకే నల్లనయ్య అంటే పాటకు పట్టాభిషేకమని అంటుంటారు.

## బేబీ నాయన దాతృత్వం..

## జగన్నాధవలసకు తాగునీటి ప్రవాహం..!

### – ఎమ్మెల్యే సొంత నిధులతో నీళ్ళ ట్యాంకు ప్రారంభం

### – ఎట్టకేలకు జగన్నాధవలస ప్రజల నెరవేరిన కల



**తెర్లాం, నవంబరు 30 (మేజర్ న్యూస్) :** గోపాలవలస పంచాయతీ పరిధిలో గల జగన్నాధవలస గ్రామ బీసీ కాలనీ ప్రజల కల నెరవేరిన వేళ.. ఎన్నో ఏళ్లుగా తాగునీటి కోసం వారు పడుతున్న బాధలు కష్టాలు కన్నీటితో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు బేబీ నాయనా ఎదుట చెప్పి వాపోయారు .వెంటనే స్పందించిన బొబ్బిలి బేబీ నాయన తన సొంత నిధులు వెచ్చించి బీసీ కాలనీలో మినీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటుచేసి ఆదివారం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. బొబ్బిలి ఎమ్మెల్యేను గ్రామస్తులు తాళమేళాలతో సాదరంగా ఆహ్వానించి వేద పురోహితులు వేమకోటి శర్మ ప్రవచనముతో పూజలు నిర్వహించారు అనంతరం బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా మినీ వాటర్ ప్లాంట్‌ను ఆ గ్రామస్తులు ప్రారంభించేలా చేసుకున్నారు. మాట ఇస్తే అది తూచా తప్పకుండా నెరవేర్చే మన ఎమ్మెల్యే బొబ్బిలి బేబీ నాయన అని చెప్పక తప్పదని పలువురు అతని సేవలను ఆ సందర్భంలో పలువురు గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గంలో తాగునీటి కోసం లేదా మరి ఏ అభివృద్ధి కోసం అయినా శక్తివంచ లేకుండా కృషి చేస్తానని నా సేవలు నిరంతరం ప్రజలు వినియోగించుకోవచ్చునని మరోసారి భరోసా ఇచ్చారు .కార్యక్రమంలో ఆయనతోపాటు బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట నాయుడు పెరుమాలి కో–ఆపరేటివ్ అధ్యక్షులు కుచ్చర్లపాటి జగ్గరాజు ఉపాధ్యాయులు ఆర్ సింహాచలం స్థానిక గ్రామ పెద్దలు పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనికీలు



**లక్క వరపు కోట, నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** రంగరాయపురం గ్రామ సరిహద్దు వద్ద విశాఖ అరకు ప్రధాన రహదారిపై ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మ రంగా ఆదివారం వాహన తనికీలు నిర్వహించారు విశాఖ అరకు ప్రధాని రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం చేస్తుంటాయి ఇలా ప్రయాణించే వాహనాలు అధిక వేగంతో ప్రయాణించకుండా ఈ వాహన తనిఖీలు ద్వారా వాహనదారుల్లో జాగ్రత్త పెంచేందుకు అలాగే అక్రమ గంజాయి రవాణా మద్యం రవాణా వంటి వాటిని నిరోధించేందుకు వాహనాలు అతి వేగంగా వెళ్లకుండా తద్వారా ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ధరించడంతోపాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వాహందాలు కలిగి ఉండేలా చేయడం ముఖ్య ఉద్దేశంగా ఈ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సి ఐ తెలిపారు అరకు పర్యాటక ప్రాంతం కనుక అధిక వాహనాలు ఈ రోడ్డు గుండా నిత్యం ప్రయాణిస్తున్నాయి అని వాహన దారులు నియమిత వేగం లో సురక్షత ప్రయాణం చేసేలా కౌన్సిలింగ్ ఇస్తున్నామని అలాగే మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష జరిమానా రెండు ఉంటాయి అని ఎస్ ఐ హెచ్చరించారు ఆదివారం జరిగిన తనికీలలో పలువురు వాహన దారులకు చలానాలు విధించడం తో పాటు పాత చలానాలు కట్టించి నట్లు ఎస్ ఐ తెలిపారు ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**- బంగారం, వెండి, ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**- కాశీబుగ్గ ఇన్చార్జ్ డిఎస్పి లక్ష్మణరావు**



పలాస, నవంబర్ 30,మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలో పలు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలుతో పాటు,13 తులాల బంగారం, ఐదు తులాల వెండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎచ్చెర్ల మండలం దువ్వలవలస గ్రామానికి చెందిన బూసర లక్ష్మణరావు,శ్రీకాకుళం టౌన్ గుజరాతిపేటకు చెందిన పిండ్రాల చిన్నిలను అరెస్ట్ చేయడం జరిగిందని కాశీబుగ్గ ఇన్ చార్జ్ డి.ఎస్.పి లక్ష్మణరావు తెలిపారు.కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరానికి సంభందించిన వివరాలను వెల్లడించారు.కాశీబుగ్గలో పలు చోట్ల చోరీ చేసిన నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, శ్రీకాకుళం సిఎన్ కోలనీలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు బద్దలు కొట్టి బీరువాలోని ఐదు తులాల వెండిని నిందితులు చోరీ చేశారన్నారు.అదే విధంగా బొబ్బిలి వెలమల వీధిలో ఇంటి తాళాలు బద్దలు కొట్టి బీరువా తలుపులు ఇనుప రాడ్డుతో పగలకొట్టి 12 తులాల బంగారాన్ని ఈ ఇద్దరు నిందితులు చోరీ చేశారని వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు.ఈయన వెంట సి. ఐ పి. సూర్యనారాయణ ఉన్నారు.

## వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యంలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- ఒక కోటి .80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**కోటబొమ్మాళి, నవంబరు 30, మేజర్న్యూస్:** వైసీపీ ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిర్వీర్యం అయిపోయాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం తిలారు పంచాయితీ పెద్ద బమ్మిడి గ్రామానికి రూ. ఒక కోటి .80 లక్షలతో సీసీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలు నిధుల లేమితో అల్లాడాయని, పంచాయతీ లకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని, గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదన్నారు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు.. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అంటూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో రహదారి మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న సీసీ రహదారులు పూర్తైతే పల్లె ప్రజలకు ప్రయాణ సౌలభ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఆధునిక సౌకర్యాల కల్పన, గ్రామీణ ప్రాంతాల రహదారి వసతుల మెరుగుదల, ప్రజలకు సురక్షిత గమనాగమనం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ గారు,ఆర్జీవో కృష్ణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారులను హత్య చేయడం పాశవిక చర్య

**- పెంచలయ్య హత్యకు పాల్పడిన గంజాయి ముఠాను తక్షణమే అరెస్టు చేయాలి**



**పలాస, నవంబర్ 30, మేజర్న్యూస్:** ప్రజా కళాకారులను హత్య చేయడం పాశవిక చర్య అని,ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను నెల్లూరులో గంజాయి ముఠా హత్య చేయడం అత్యంత బాధాకరమని పలాసలో గల ప్రజా కళాకారులు,సామాజిక కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం ఎదుట ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నెల్లూరులో పెంచలయ్య అనే ప్రజానాట్యమండలి కళాకారుడు గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పలు కళారూపాల ద్వారా ప్రచారం చేసే వారని,ఆ దిశగా ప్రజల్లో చైతన్యం కలిగించడాన్ని జీర్ణించుకోలేని గంజాయి ముఠా కక్షగట్టి అతనిని అడ్డు తొలగించుకోవాలని హత్యకు పాల్పడ్డారని మండిపడ్డారు.దీనిని ప్రజాతంత్ర వాదులు,కళాకారులు,కవులు, ప్రజాస్వామిక వాదులు,ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ ప్రజా కళాకారులు,సామాజిక కార్యకర్తలు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవో మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్,ప్రజా కళాకారుడు కె హేమసూధన్, సామాజిక కార్యకర్త నక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ సామాజిక బాధ్యత నిర్వహిస్తున్న పెంచలయ్యను హత్య చేయడం బాధాకరమని అన్నారు. పెంచలయ్య హత్యకు పాల్పడిన గంజాయి ముఠాను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకుడు తెప్పల. అజయ్ కుమార్,యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బల్ల చిట్టిబాబు. పి శశిధర వర్మ.సోమేశ్వరరావు. బి కృష్ణారావు. టి రాజు. లోకనాథం.కె సుహాసిని.ఎన్ డిల్లేశ్వరి,కామేశం.పి శ్రీనివాసరావు,ఏపీ ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరావు,నిర్మల, డి ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, నవంబరు 30, మేజర్న్యూస్:** నేడు(సోమవారం) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతు చేపట్టారు...



**నరసన్నపేట, నవంబర్ 30, మేజర్న్యూస్:** నరసన్నపేట పట్టణంలో మారుతి నగర్ జంక్షన్ వద్ద రోడ్డు ముఖ ద్వారం పూర్తిగా శిథిలావస్థలకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్పందించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్న వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సొంత నిధులతో ఆదివారం రాత్రి రోడ్డు మరమ్మతు పనులను దగ్గరుండి నిర్వహింప చేశారు . ఈ పనులు వీరు నిర్వహించడం పట్ల పట్టణ ప్రజలు, మారుతి నగర్ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవడంతో గత కొన్నాళ్ల నుండి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం నిరాశకు గురి చేసిందని స్థానికులు అన్నారు. ప్రజా ఉపయోగకరమైన పనులు నిర్వహించేందుకు లైన్స్ ప్రతినిధులు, స్థానిక వ్యాపారులు సొంత నిధులు కేటాయించి మరమ్మతులు నిర్వహణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్న వెంకటేశ్వరరావు, బోయిన బాలకృష్ణ, సివిఆర్ బుజ్జి, దగ్గరుండి పనులు నిర్వహింప చేశారు.

## 13 కిలోల గంజాయితో నిందితుడు అరెస్ట్



**పలాస, నవంబర్ 30, మేజర్న్యూస్:** అక్రమంగా 13 కిలోల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని కాశీబుగ్గ ఇన్చార్జ్ డి.ఎస్.పి లక్ష్మణరావు తెలిపారు.ఒడిస్సా రాష్ట్రంలో లగేజ్ వ్యాన్ డ్రైవర్ గా పనిచేస్తున్న నవన కుమార్ బభిత్రా అనే వ్యక్తి 13 కిలోల గంజాయిని అక్రమంగా అక్రమంగా సోలాపూర్ తరలిస్తుండగా గంజానికి స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగిందని ఇన్చార్జ్ డిఎస్పి లక్ష్మణ రావు తెలిపారు.కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.నిందితుడుకు పర్లాఖిమిడిలో ఏర్పడిన పరిచయాలతో అక్కడ వారి నుంచి 13 కిలోలు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు పర్లాఖిమిడి నుంచి పలాసకు బస్సులో చేరుకొని షోలాపూర్ వెళ్లేందుకు పలాస రైల్వే స్టేషన్ కు వెళుతుండగా తమకు అందిన సమాచారం మేరకు నవనకుమార్ భభిత్రాను పట్టుకొని అరెస్ట్ చేసి గంజాయిని స్వాదీనం చేసుకొని కోర్టుకు తరలించామని తెలిపారు.ఈ సమావేశంలో కాశీబుగ్గ సి.ఐ. పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## కాకి గంగరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



**ఆరిలోవ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు గాంధీ నగర్ స్కూల్ వద్ద విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సౌరధ్యంలో 11వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగ రాజు వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో "ఉచిత వైద్య శిబిరం"ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 184 మందికి వైద్యం అందించి ఉచితంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు, గంగ రాజు ని ఎమ్మెల్యే అభినందిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను వార్డు నలుమూలల ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందించాలని అభ్యర్థించారు, ఈ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసి రావు ,11 వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు , వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు , టిడిపి నాయకులు గాడి సత్యం, జనసేన పార్టీ అధ్యక్షులు సారిపల్లి రాము, సీనియర్ నాయకులు మూది అప్పారావు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికవర్ లో రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలు విజయవంతం



**ఆరిలోవ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మెడికవర్ హాస్పిటల్స్ లో అత్యంత క్లిష్టమైన వంద రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన క్యాన్సర్ సంరక్షణను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్.. రోబోటిక్ సర్జన్ డా. వి. కార్తీక్ చంద్ర తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం వెంకోజీపాలెం మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు గడిచిన ఏడాది లో 396 రోబోటిక్ సర్జరీ లు జరిగాయని అందులో 100 రోబోటిక్ ఆంకో-సర్జరీ లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనస్థీటిస్టులు, నర్సింగ్ నిపుణులు సాంకేతిక నిపుణులతో కూడిన నిష్ణాతులైన బృందం సహకారం అందించిందని , దీనికి డా. కార్తీక్ చంద్ర ఉత్తమ సహకారం అందించారని అన్నారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి గైనకాలజ ఈ అధునాతన సాంకేతికత సంక్లిష్టమైన గైనకాలజీ పరిస్థితులకు కూడా సురక్షితమైన సమర్థవంతమైన చికిత్సను అందించడానికి వీలు కల్పిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ కార్తీక్ చంద్ర అతని బృందాన్ని అభినందించింది. ఈ సమావేశం లో డాక్టర్ స్వర్ణ , మెడికవర్ సెంటర్ హెడ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

**-జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హార్టికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# 46వ ఆంధ్రప్రదేశ్ ఎకోనామిక్ అసోసియేషన్ వార్షిక సదస్సు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** నలభై ఆరవ ఆంధ్రప్రదేశ్ ఎకోనామిక్ అసోసియేషన్ వార్షిక సదస్సు ఆంధ్రప్రదేశ్ ఎకోనామిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేట రవిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సమ్మిళిత, సుస్థిర ఆర్థికాభివృద్ధికి నైపుణ్యాభివృద్ధి అనే అంశంపై జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫినాన్స్ డైరెక్టర్ ఆచార్య టిఎల్ఎన్ స్వామి హాజరయ్యారు. సదస్సులో ఆయన నైపుణ్యాభివృద్ధి అవసరం, భారతీయ కార్మికుల నైపుణ్య స్థాయి, స్థిరమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధి అవసరం మరియు వికసిత్ భారత్ 2047 గుర్చి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ కొండపల్లి పరమేశ్వర రావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా స్థానిక వనరులను వినియోగించుకుని, యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. కోటేశ్వర రావు, ఆర్థిక సంఘం కార్యదర్శి మాట్లాడుతూ ఆర్థిక సంఘం లక్ష్యాలను వివరించి, యువత, కార్మికుల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న పథకాల వివిధ పథకాల, పనితీరు, లబ్ధిదారుల గురించి వివరించారు. జనాభా విభజనను స్థూల ఆర్థికాభివృద్ధి ద్వారా సగటు వినియోగ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వికసిత్ భారత్ 2047కు దోహదం చేస్తారని కళాశాల అధ్యాపకులు మస్తాన్ రావు తెలిపారు. కళాశాల ఛైర్మన్ నా కట్ల రామకోటేశ్వరావు, కార్యదర్శి, కరస్పాండెంట్ రాయల్ శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు స్థానిక నిర్వాహకులు కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, కళాశాల డైరెక్టర్లు ఓగురి నాగేశ్వరావు, మద్దుల కోటేశ్వరావు, సుధా సురేష్ బాబు, పశం కృష్ణ రావు, ఈ. కృష్ణ కిషోర్, డాక్టర్ కరీముల్లా, వివిధ కళాశాలల అధ్యాపకులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- సమన్వయకర్త మొల్లి అప్పారావు**

**ఆరిలోవ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు లో అవార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ... పార్టీకి అనుబంధ సంఘాలే పట్టుకొమ్మలు అని అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రతి ఒక్కరూ వారి కమిటీలో 8 మంది సభ్యులతో కూడిన పార్టీకి నిస్వార్థంగా నిలబడే వ్యక్తులను నియమించుకోవాలని తద్వారా వార్డులో పార్టీకి బలంగా అనుబంధ సంఘాలు ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు అనుబంధ సంఘాల అధ్యక్షుల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీచర్స్ సెల్ ఉపాధ్యక్షులు కె.ఆర్ పాత్రుడు, మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి , జిల్లా పార్టీ కార్యదర్శి బోండా శ్రీను, వార్డు ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు, వార్డు వైస్ ప్రెసిడెంట్ కిలపర్తి గోవిందు, వార్డు యువజన విభాగం అధ్యక్షులు కంటుబోతు తులసీరామ్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజ్యాంగ రక్షణకు సైన్యం కావాలి

**- డాక్టర్ పరకాల ప్రభాకర్ స్పష్టం**

**విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని కాపాడుకోవడానికి దళిత, బహుజన సైన్యం ఏర్పడాలని ప్రముఖ పొలిటికల్, ఎకనామిస్ట్ డాక్టర్ పరకాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం "భారతదేశ రాజకీయాలు-రాజ్యాంగ నైతికత ,డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు" అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బుద్ధ వందనంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ వచ్చేఆరు నెలలు జాగ్రత్త పడకపోతే ఎంతో ప్రమాదంలో పడిపోతామని పేర్కొన్నారు .పాలకులు ఎవరు ఉండాలని విధానం పోయి ఓటర్లు ఎవరుండాలని విధానం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. దొంగ ఓట్ల విధానంతో అధికారాన్ని సేజిక్కించుకుంటున్నారని, దేశ ప్రధాని కూడా దాన్నే సమర్థిస్తున్నారని మండిపడ్డారు. దేశ రాజధానిలో ఊర కుక్కలపై ఉన్న స్పందన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పుతో దాడికి స్పందన రాకపోవటం విచారకర మన్నారు. రాజ్యాంగం దృష్టిలో అందరూ సమానమేనని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావనలతో అది గట్టిగా ముడిపడి ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగంపై దాడి వంద సంవత్సరాలుగా జరుగుతుందని ఎంతో పట్టుదల, అంకితభావంతో ఈ దాడి జరుగుతుంది కాబట్టి అదే స్థాయిలో దాన్ని తిప్పి కొట్టాలని తిప్పి కొట్టాలన్నారు . మాజీ కేంద్ర మంత్రి జె.డి.శీలం మాట్లాడుతూ డబ్బు, కులమే నేడు రాజకీయాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నాయి తప్ప నీతి, నిజాయితీ కాదని చెప్పారు .రాజ్యాంగాన్ని నీరుగార్చడానికి ,మార్చడానికి మనువాదులు ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చారని తెలిపారు .రాజ్యాంగంలోని సెక్యులరిజం, సామ్యవాదం పదాలు తొలగించడానికి ప్రయత్నం జరుగుతుందని చెప్పారు .ఎమ్మెల్సీ డాక్టర్ పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ హిందువులైన ఎస్సీ ,ఎస్టీలకు కూడా న్యాయం జరగడం లేదని చెప్పారు. సంపద , భూములు , పరిశ్రమలలో వారి వాటా వారికి కావాలని డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాల ఓట్లతో గెలిచిన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వల్ల పెద్దగా న్యాయం జరిగేదేమి ఉన్నదని, అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను డిమాండ్ చేశారని పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కె .పల్లవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మహిళా హక్కులను గ్యారెంటీ చేసిన ఛాంపియన్ అని కొనియాడారు. రాజ్యాంగాన్ని అందరూ చదివి దాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు మాట్లాడుతూ ఆధిపత్య కులాల చేతుల్లో రాజ్యాధికారం ఉన్నంతవరకు దళిత బహుజనులకు న్యాయం జరగదని చెప్పారు .ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి జె.వి .ప్రభాకర్ ,కోశాధికారి గార సత్యనారాయణ, డాక్టర్ జి అర్జున, డాక్టర్ తెన్నేటి జయరాజు తదితరులు మాట్లాడారు. సందర్భంగా అతిథులను మెమొంటోలు అందజేసి సత్కరించారు. చిరంజీవి, కాంతారావు, అలమండ ప్రసాద్, బత్తుల గౌతం బాబు, సాధు, పతివాడ రాంబాబు , రాజాన సరస్వతి తదితరులు పాల్గొన్నారు.






## అయ్యప్ప స్వాములకు తప్పిన పెను ప్రమాదం



**సీతానగరం నవంబర్ 30 మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా సూడిగం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ప్రైవేట్ బస్సులో దర్శనము కు వెళ్లి తిరిగి వస్తుండగా సీతానగరం మండలంలో లచ్చయ్యపేట గ్రామం వద్ద పార్వతిపురం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ బస్సును ఢీకొనడంతో ప్రమాద చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకోవడం జరిగింది ఈ సంఘటనపై సీతానగరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే వ్యాన్ డ్రైవర్ పూర్తిగా మద్యం తాగి వున్నట్లు స్థానికులు తెలియజేశారు.

## కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిలుపుదల

- వరి పంట కోతలు ప్రారంభం కావడంతో సాగునీరు నిలుపుదల
- తోటపల్లి ప్రాజెక్టు డిఈఈ తంగుడు రఘునాథనాయుడు వెల్లడి



**గరుగుబిల్లి,నవంబర్ 30, మేజర్ న్యూస్ :** తోటపల్లి భారీ నీటిపారుదల ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సరఫరా చేసిన సాగునీటిని ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు నిలుపుదల చేశారు.కుడి ప్రధాన కాలువ పరిధిలోని సీతానగరం, బొబ్బిలి, తెర్లాం, రాజాం,చీపురుపల్లి తదితర మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రస్తుతం వరి పంట కోతలు ప్రారంభం కావడంతో సాగునీటి సరఫరాను నిలుపుదల చేశామని తోటపల్లి ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తంగుడు రఘునాథనాయుడు తెలిపారు. కుడి ప్రధాన కాలువ పరిధిలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో వరి పంట కోతలు ప్రారంభం కావడంతో సాగునీరు అవసరం లేదని తెలియజేయడంతో సాగునీటి సరఫరాను నిలుపుదల చేయడం జరిగిందని డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ రఘునాథనాయుడు పేర్కొన్నారు.

## నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

### హెచ్ఐవి/ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత
### డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**పార్వతీపురం, నవంబర్30, మేజర్ న్యూస్ :** హెచ్ఐవి/ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పలు సూచనలు చేశారు. హెచ్ఐవిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సమగ్ర అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందని, అయితే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఉచితంగా అందజేస్తున్న ఏ.ఆర్.టి మందులతో ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని,వాటితో పాటు పోషకాహారం సక్రమంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఒక ఏ.ఆర్.టి కేంద్రం, మూడు లింక్ ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు మందులు అందజేయడం, ఆరోగ్య పర్యవేక్షణ,కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐసిటిసి కేంద్రాల్లో మరియు ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రుల్లో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. మన ఆరోగ్య భద్రత మన చేతిలో ఉందని, సురక్షిత జీవన శైలి పద్ధతులు అవలంబించాలన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన ర్యాలీ,సదస్సులు నిర్వహించి ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణమే ద్యేయంగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు డా.టి. జగన్ మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్, డా.పిఎల్. రఘు కుమార్ ఉన్నారు.

## గురజాడ ఆశయసాధనకు కృషి చేయాలి : కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి







**పార్వతీపురం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** గురజాడ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ కూడలి వద్ద స్థానిక గురజాడ వర్ధంతి సందర్భంగా గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుల్లో ఒకరని అలాగే గొప్ప హేతువాదని తెలిపారు. కన్యాశుల్కం వంటి నాటకాలు రచించిన అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు కొనియాడారు. పోరాటాలకు గురజాడ అప్పారావు చరిత్ర ఆదర్శంగా నిలుస్తుందని, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యులని అన్నారు.కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వైశాలి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొనాలి

### మై టిడిపి యాప్‌లో పర్యటన వివరాలు అప్ లోడ్ చేయాలి : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి ,నవంబర్ 30, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదే శాలు మేరకు సోమవారం నిర్వహిం చనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఐదు మండ లాల తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకు లు, ముఖ్యనాయకులు పాల్గొనాలని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీ పురం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులతో పాటు ,ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ మరియు యూనిట్ బూత్ ఇన్చార్జీలు గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేయాలని పేర్కొన్నారు.ఈ మేరకు ఎన్ టి ఆర్ భరోసా ఫించన్ లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపా రు.ఐదు మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించి పింఛన్లు పంపిణీ కార్యక్రమం పూర్త యిన అనంతరం మండల టిడిపి కన్వీనర్లు, నాయకులు పర్యటన వివరాలను మై టిడిపి యాప్ లో విధిగా అప్ లోడ్ చేయాలని కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కోరారు.

## జలకాటాలలో ..... బోటు షికారులో తేలియాడుదుమా..





**సీతంపేట నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** మెట్టుగూడ, దిగువదాబ జపాతాలువద్ద సందర్శకులు జలకాలాడుతూ సరదాగా గడిపారు. ఎన్ టి ఆర్ ఎడ్వంచర్ పార్కువద్ద బోటు షికారులో పరవశించి పోయారు. ఆదివారం ఉదయం 10గంట లు నుండే ఆటోలు , మినీవే న్ లు తో సందర్శకులు తాకిడి మొదలయ్యింది.

పిల్లలు జారుడు బల్లలు, ఉయ్యాల తో ఆడుకున్నారు. ట్రై సైకిల్, హ్యాంగింగ్ బ్రిడ్జి తదితర విన్యాసాలతో గడిపారు.తినుబండారాలు, హొటల్స్‌కు మంచి బేరాలు సాగాయి.





# గంజాయి కేసులో నిందితుడు కు అరదండలు



**పెందుర్తి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి లో గత ఏడాది ఆగస్టు నెలలో పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడు ధనియా అంతూ 31 ను పెందుర్తి రైల్వే స్టేషన్ సమీప ప్రాంతంలో గుర్తించి.ఎట్టకేలకు నిందితుడు కి అరదండలు వేశారు.విచారం చెప్పటిన పోలీసులునిందితుడిని ప్రశ్నించగా, తాను సులభంగా డబ్బు సంపాదించాలని ఆశతో తన పొలంలోని కొంత భాగంలో గంజాయి పండించి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి విక్రయించేవాడినని తెలిపాడు. గత సంవత్సరం ఆగస్టులో తన వద్ద గంజాయి కొనుగోలు చేసిన వ్యక్తులు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడి, తన వద్ద కొనుగోలు చేశామని వెల్లడించడంతో, భయపడి అప్పటి నుంచి పరారీలో ఉన్నానని చెప్పినాడు. అలాగే, గతంలో దుంబ్రిగూడ పోలీస్ స్టేషన్‌లో కూడా తనపై గంజాయి కేసు నమోదై ఉన్నట్టు వెల్లడించాడు. అరెస్టు చేసిన అనంతరం, నిందితుడిని పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ కోర్ట్ నందు హాజరుపరచగా, కోర్టు అతనికి 14 రోజుల న్యాయ రిమాండ్ విధించింది.అనంతరం నిందితుడిని విశాఖ సెంట్రల్ జైలులోకు తరలించారు.

# పికినిక్ ముసుగులో 11 మంది పేకాట రాయళ్లు అరెస్టు

- **వీరి నుండి 58,700 నగదు సీజ్**
- **అనందపురం పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్**



**అనందపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ అనందపురం మండలం గంబీరం పైడా కాలేజి సమీప ప్రాంతాల్లో ఆదివారం కొంతమంది కుటుంబలతో పికినిక్ ఏర్పాటు చేసుకున్నారు.ఇదే అదునుగా 11 మంది పేకాట రాయళ్లు ఆ పికినిక్ ముసుగు లో కలిసి పోయి దర్జాగా జూదం ఆట మొదలు పెట్టేసారు.దీనితో పక్క సమాచారం రావడంతో టాస్కోఫ్ర్స్ సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో తమ టీమ్ రంగంలోకి దిగి జూదం ఆడుతున్న 11 మందిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి 58.700 నగదు ను సీజ్ చేశారు.ఎవరు గుర్తించారు అనుకున్న జోదోగాళ్ల కి టాస్కోఫ్ర్స్ పోలీసుల వలలోకి చిక్కారు.పేకాట రాయళ్లు ను అనందపురం పోలీసులు కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.






# అరిలోవ పోలీసు స్టేషన్ ను సీపీ ఆకస్మిక తనిఖీలు..






**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

ఆదివారం రాత్రి ఆరిలోవ పోలీసు స్టేషన్ లా..ఆర్డర్ ను ఆకస్మికంగా సందర్శించి,పరిశీలన చేపట్టిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి.అరిలోవ పోలీసు స్టేషన్ మొత్తం పరిశీలించిన సిపి స్టేషన్ ఫైళ్లను, కేసుల ఫైళ్లను నిశితంగా పరిశీలించి, అన్ని రిజిస్టర్లు అప్డేటెడ్ గా ఉన్నవీ, లేనిదీ పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలు స్టేషన్ నందు పరిష్కరిస్తున్న తీరు ను సీఐ మల్లేశ్వరరావు ను అడిగి తెలుసు కున్నారు,స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించిన సీపీ స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, స్టేషన్ ఆవరణలో ఆవుల వల్ల మొక్కలు పాడవ కుండా కంచెలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు.కేసుల విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా ప్రజల కు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.





# నిరుపేద విద్యార్థికి హెల్పింగ్ హేండ్స్ సంస్థ ఆర్థిక చేయూత



**గుర్ల, నవంబర్30 మేజర్ న్యూస్ :** మండలంలో పోలాయవలస గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి గొంప సుధా విద్యార్థికి హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ప్రతినిధులు ఆదివారం ఆర్థిక చేయూత అందించారు. బిఎస్సి చదువుతున్న పేద విద్యార్థి ఫీజు కట్టడానికి ఆర్థిక స్తోమత లేకపోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదే గ్రామానికి చెందిన హెల్ఫింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులుకు విషయం తెలియడంతో ఆ కుటుంబాన్నీ ఆదుకోవడానికి ముందుకు వచ్చారు. 5వేల రూపాయలు నగదురూపంలో కుటుంబసభ్యులకు అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఇక నుండి ఈ విద్యార్థికి విద్యకు అవసరం ఆయన పుస్తకాలను ఆర్థిక సహాయం చేయుటానికి సంస్థ సభ్యులు ఎల్లప్పుడు ఆదుకోవడానికి ముందు ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న అనేక చేయూత కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. అంతేకాకుండా పలువురు పెద్దలు వారిని అభినందిస్తున్నారు. ఇలాంటి సంస్థలు ప్రతి గ్రామాన ఏర్పడితే చాలామంది పేద విద్యార్థులు తమ విద్యను మధ్యలో ఆపకుండా ముందకు వెళ్ళడానికి దోహదపడతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎంఇఓ సూర్యనారాయణమూర్తి



**నెల్లిమర్ల, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి అన్నారు. గాంధీరామ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల థామస్ పేట ఫుట్ బాల్ మైదానంలో ఆదివారం నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.

నెల్లిమర్ల మండల ఉపాధ్యాయుల జట్టుకు పిన్నింటి వాసు కెప్టెన్ గా వ్యవహరించారు. గుర్ల మండల జట్టుకు హరి మోహన్ కెప్టెన్ గా వ్యవహరించగా ఈ పోటీలలో నెల్లిమర్ల జట్టు విజయం సాధించింది. నెల్లిమర్ల జట్టు క్రీడాకారుడు ఎన్. కిరణ్ ఉత్తమ బ్యాట్స్ మెన్గా ఎంపికయ్యారు. గుర్ల మండల జట్టు నుంచి హరి మోహన్ బెస్ట్ బౌలర్గా ఎంపికయ్యారు. అలాగే నెల్లిమర్ల మండల క్రీడాకారుడు పిన్నింటి వాసు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించారు. ఇరు జట్ల క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్ తో పాటు ట్రోఫీ అందించారు. ఎంఇఓ సూర్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తే వారిలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించిన సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు మాస్టారుని అభినందించారు. గుర్ల మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసరావు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సి.హెచ్.ఆనందమూర్తి క్రీడాకారులను ప్రోత్సహించి అభినందించారు. జిల్లా స్థాయిలో జరుగనున్న క్రికెట్ ఎంపికలో నెల్లిమర్ల, గుర్ల మండలాల నుండి ఎక్కువ మంది ఎంపికావాలని ఆకాంక్షించారు. ఈ మ్యాచ్కి రిఫరీలుగా ఆరిపాక బాబువిశ్వేశ్వరరావు, హరి శ్రీను, స్కోరర్గా కడలి సత్యసాయి గణేష్ మాస్టారు వ్యవహరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతి వాడ త్రినాథ్ పాల్గొన్నారు.

# గొల్లాది గ్రామంలో పిక్నిక్-బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో శ్రీకారం



**బాడంగి, నవంబర్ 30,మేజర్ న్యూస్ :** బాడంగి మండలం గొల్లాది గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జి డా. గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో పిక్నిక్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన వేగావతి నది పై బ్రిడ్జి నిర్మాణం విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, ఎమ్మెల్యే బేబీ నాయన సహకారంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు, పెద్దలు డా. అప్పలస్వామి గారికి రాష్ట్ర తూర్పు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పదవి వచ్చినందుకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

## సందడిగా జనసేన పార్టీ ఆత్మీయ కలయిక






**నెల్లిమర్ల, నవంబరు 30, మేజర్ న్యూస్ :** నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి నగర వనంలో ఆదివారం జనసేన పార్టీ జిల్లాస్థాయి ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యకర్తల బాధ్యత అని చెప్పారు. జనసేన పార్టీ నాయకులు లోకం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్న జనసేన సిద్ధాంతాలను పాటిస్తూ, ప్రజలకు సేవ చేసే దిశగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు చనమల్లు వెంకటరమణ, కొవ్వాడ సర్పంచి కోట్ల రఘు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, జమ్మి రాజు, కరుమజ్జి గోవిందరావు, యడ్ల గోవిందరావు, నెల్లిమర్ల నగరపంచాయతీ రవ్వానాని, అప్పికొండ రవికుమార్, జనా ప్రసాద్, ఎంఎం నాయుడు, గంటా సత్యనారాయణ, ఎఎంసి వైస్ చైర్మన్ బాసి దుర్గ తదితరులను దుశ్శాలువతో సత్కరించారు. జనసేన పార్టీ జిల్లా స్థాయి ఆత్మీయ కలయిక కార్యక్రమానికి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# ఘనంగా కామేశ్వరరావు 52వ వర్ధంతి



**బొబ్బిలి, నవంబర్ 30: మేజర్ న్యూస్ :** విద్యుత్ ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు గారి 52వ వర్ధంతి కార్యక్రమం శ్రీ ఎం శ్రీనివాసరావు డి ఈ ఈ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 30 నవంబర్ 19 73 న విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై పోరాడి సమస్యలు యాజమాన్యం పరిష్కరించకపోవడం వలన ఆత్మహూతి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి సాంబశివరావు ఏఈ, బొబ్బిలి శ్రీ బలగ సాయి కృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం మాజీ సెక్రటరీ జనరల్, అల్లు శంకర్రావు జిల్లా కార్యదర్శి, బి రామినాయుడు అధ్యక్షులు రేజేటి కూర్మయ్య ఎం తిరుపతిరావు వందలాదిమంది విద్యుత్ కార్మికులు హాజరైతిరి ఈ కార్యక్రమంలో వందమంది పేదలకు దుప్పట్లు పంచడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో అన్నదానం పండ్లు రొట్టెలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు సహకరించిన అధికారులకు నాయకులకు విద్యుత్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది




**బొబ్బిలి, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** గురజాడ అప్పారావు వర్ధంతి పురస్కరించుకొని బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్ వి రమణమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని గున్న తోటవలస గ్రామ శివారున అపార్ట్మెంట్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆధునిక తెలుగు సాహిత్యానికి, వాడుక భాషకు పునాది వేసిన గొప్ప కవి, రచయిత అని కొనియాడారు. అనంతరం అపార్ట్మెంట్ ఆవరణలో సభ్యులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ సొసైటీ సభ్యులు మహేష్, వి ఎన్.శర్మ, కృష్ణ దాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాం మీకు తోడుగా.. జన సైనికుల ఆర్థిక భరోసా



**భోగాపురం, నవంబర్ 30: మేజర్ న్యూస్ :** పార్టీ కోసం శ్రమించి, క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న జన సైనికులకు మేమున్నాం తోడుగా అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి "బెస్ట్ సపోర్ట్" ఎంతో ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో భోగాపురం మండలం సవరవిల్లి పంచాయితీ ఉప్పాడపేట గ్రామానికి చెందిన ఉప్పాడ గౌరీ రెడ్డి గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తులు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. జనసేన మండలాధ్యక్షులు వందనాల రమణ సమక్షంలో గౌరి స్వగృహనికి వెళ్లి పరామర్శించి తన బాగోగులు తెలుసుకొని మందుల ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, కొండపు రాధాకృష్ణారెడ్డి, జనసేన నాయకులు మాత నవీన్, దల్లి శ్రీను, కొయ్య రాంబాబు, నొడగల రాము, నొడగల లక్ష్మణ్, కొండపు రమణ, పతివాడ బంగార్రాజు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జిజిఓ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన ఎల్.సత్యారావు



**కొత్తవలస. నవంబర్ 30 మేజర్ న్యూస్ :** కొత్తవలస తాలూకా యూనిట్ లో జరిగిన ఎన్నికల్లో స్టేట్ కౌన్సెల్ మెంబర్ గా ఎన్నికైనట్లు జిల్లా ఎన్‌జిజిఓ ప్రెసిడెంట్ శ్రీధర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి సురేష్, మన్యం జిల్లా ప్రెసిడెంట్ కిషోర్ అధికారికంగా ప్రకటించినట్లు వియ్యంపేట హెల్త్ అసిస్టెంట్ ఎల్. సత్యారావు మీడియా కి తెలియజేశారు. నన్ను ఎంపిక చేసిన రాష్ట్ర ఎన్ జీ.జి ఓ ప్రెసిడెంట్ సాగర్ గారికి, రాష్ట్ర ఎన్.జి.జి.ఓ.కార్యదర్శి డి. వి. రమణ గారి ఆదేశాలు మేరకు నన్ను ఎంపిక చేయడం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.జిల్లా నాయకులకు, కొత్తగా ఎన్నికైన కొత్తవలస తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులకు, మొత్తం బాడీ కి కృత్ఞతలు తెలియజేస్తున్నాను. నా మీద నమ్మకం తో ఈ పదవి ఇచ్చినందుకు సంఘానికి నాసాయి శక్తుల కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సత్యారావు ఎన్నిక పట్ల కొత్తవలస, వియ్యంపేట ఎల్.కోట, వేపాడ ఆరోగ్య సిబ్బంది అభినందలు తెలియజేశారు

## ఘనంగా శ్రీ మద్భగవద్గీతా హెూమం




**విజయనగరం టౌన్, నవంబరు 29, మేజర్ న్యూస్ :** భగవద్గీత ఆవిర్భవించిన రోజు సందర్భంగా ఆదివారం కొత్తపేట శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి దేవాలయం వద్ద " శ్రీ మద్భగవద్గీతా హెూమం" హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు చిన్మయానంద సరస్వతి స్వామీజీ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు శ్రీకృష్ణుడు అర్జునుడికి వేద విజ్ఞాన సారాన్ని భోధించి, జీవిత పరమావధి గురించి జ్ఞానోదయం చేసినరోజు అన్నారు.

హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర కార్యదర్శి నందివాడ వేణుగోపాలరావు మాట్లాడుతూ హెూమ ఫలితాన్ని తెలియజేస్తూ, లోకాకళ్యాణార్ధం ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, దేశం సస్యశ్యామళంగా వుండేందుకు దోహదపడుతుం దన్నారు. ఈ కార్యక్రమం ఫ్రెండ్స్ గ్రూప్ పర్యవేక్షణ లో జరిగింది. పర్యవేక్షకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ ( బొడ్డు పండు) మాట్లాడుతూ పట్టణంలో ఈ హెూమం నిర్వహించడం మొదటిసారి అని, ఈ బృహత్తర కార్యక్రమంనకు మా గ్రూప్ సభ్యులు అందరూ సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడూరు సురేష్, రవ్వా వెంకటేశ్వర్రావు, జగదీశ్, నారాయణం లక్ష్మణరావు, గోపాల్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి "వెన్నె"



**గుర్ల, గరివిడి నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు తెలిపారు. ఆదివారం గరివిడి కేంద్రంలో వెంకటేశ్వర సిల్క్ ప్యాలెస్ దగ్గర ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో నిర్వాహకులు శిక్షణను అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు వారికి శిక్షణ ఇస్తారన్నారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు ఎనిమిదో తరగతి చదువుకున్నవారు అర్హులని సంస్థ సభ్యులు తెలిపారు. శిక్షణ అనంతరం ఎన్ఎస్ డిసి ద్వారా సర్టిఫికెట్ తో పాటుగా ఉద్యోగ అవకాశం కల్పిస్తారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులను మండల ప్రజలంతా సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ల మండల తేదేపా పార్టీ అధ్యక్షులు చనమల్ల మహేష్,చింతపల్లి పేట గ్రామ సర్పంచ్ అప్పలనాయుడు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు 110వ వర్ధంతి వేడుకలు



**తెర్లాం, నవంబరు 30 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంథాలయ సంస్థ నిర్వహించిన గురజాడ అప్పారావు 110 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి. హెచ్. కృష్ణ మూర్తి గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి మండల సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా లో పుట్టి పెరిగిన ఆయన జీవితం ఒక ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ఆయన ర చించిన దేశభక్తి గీతాలు చిరస్మరణీయమైన విగా నిలిచి పోయాయని అభివర్ణించారు. అలాగే ఆయన రచించిన కన్యాశుల్కం నాటకం ద్వారా వరకట్నం నిషేదం బాల్య వివాహాలు వ్యతిరేకం పై న ఆయన పోరాటం అద్భుతం అన్నారు. సాంఘీక దురాచారాన్ని పార ద్రోలే విధంగా అతని రచనలు అత్యద్భుతం. దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయో అన్న గీతాలు దేశ భక్తి గీతాలు ఎంతో మంది కి స్ఫూర్తి దాయక మన్నారు. అలాగే కన్యాశుల్కం నాటకంలో గిరీశం పాత్ర ధరించి ఎంతో మంది మన్ననలను అందుకున్న మహనీయుడని కొనియాడారు. కార్య క్రమంలో ఆయన తో పాటు గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కే.వి స్ను పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

# ఆత్మీయ కలయికలో అందరి బంధువుగా

### – ఎమ్మెల్యే మాధవి చేతుల మీదగా సత్కారం అందుకున్న జగదీష్






**భోగాపురం, నవంబర్ 30: మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ జిల్లా ఆత్మీయ కలయిక అంగరంగ వైభవంగా జరిగింది. పార్టీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి జనసేన నాయకుడు ఒక జన సైనికుడి వలె ఉండాలంటూ సమావేశంలో తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల మండలం సారిపల్లి వద్ద నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపు జన సైనికులకు ఒక బలమైన సాధనంగా ఉపయోగపడింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా వేదికపై పలువురు నాయకులకు గౌరవ సత్కారం చేపట్టారు. భోగాపురం క్లస్టర్ ఇన్చార్జి పల్లంట్ల జగదీష్ ను సత్కరిస్తూ భవిష్యత్తులో మంచి నాయకత్వం దిశగా దూసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## ఇనపకుర్తికి జాతీయస్థాయి ఉత్తమ కవితా పురస్కారం ప్రధానం



**పూసపాటిరేగ, నవంబరు 30, మేజర్ న్యూస్ :** గురజాడ స్మారకార్థం నిర్వహించిన జాతీయస్థాయి కవితా పోటీల్లో పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన చిత్ర కళ ఉపాధ్యాయుడు ఇనపకుర్తి చిన సత్యనారాయణకు జాతీయస్థాయి గురజాడ ఉత్తమ కవితా పురస్కారం ప్రధానం జరిగింది. గురజాడ అప్పారావు స్మారకార్థం జాతీయస్థాయి కవితా పోటీలు నిర్వహించారు. ఈ కవితా పోటీలకు గాను పూసపాటి రేగ జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన చిత్రాలేఖన ఉపాధ్యాయుడు ఇనపకుర్తి చిన సత్యనారాయణ నదిని దాటుదాం అనే కవితకు జాతీయస్థాయి ఉత్తమ పురస్కారం వరించింది. విజయనగరం క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగిన జస్టిస్ సిహెచ్ మానవేంద్ర హాయ్, జిల్లా పోలీస్ సూపర్డెంట్ ఆ దామోదర్ , ప్రముఖ కవి కొలకనూరి ఇనాక్ చేతుల మీదుగా చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఆదివారం అందుకొన్నారు. గతంలో చిన్న సత్యనారాయణ మాస్టారు రాష్ట్రస్థాయిలో అనేక పురస్కారాలు వరించగా, జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం వరించడం పట్ల జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గొల్లాది గ్రామంలో పిక్నిక్- బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో శ్రీకారం



**బాడంగి, నవంబర్ 30,మేజర్ న్యూస్ :** బాడంగి మండలం గొల్లాది గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జి డా. గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో పిక్నిక్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన వేగావతి నది పై బ్రిడ్జి నిర్మాణం విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, ఎమ్మెల్యే బేబీ నాయన సహకారంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.గ్రామ ప్రజలు, పెద్దలు డా. అప్పలస్వామికి రాష్ట్ర తూర్పు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పదవి వచ్చినందుకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే బేబీ నాయన



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** మండలం తారు రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యకిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. రామభద్రపురం మండలంలో నాయుడువలస గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు గ్రామంలో తాగునీరు రహదారులు సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు వేదవ నాయకులు అప్పన్న రామనాయుడు వెంకటి చెన్నారావు కృష్ణ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో రైతులకు ధాన్యం బిల్లులు చెల్లింపులు

**– మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు**

**– సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు...ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, నవంబర్ 30 (మేజర్ న్యూస్)** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యము విక్రయించిన 24 గంటల్లో బ్యాంకు ఎకౌంట్ ల్లో నగదు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయించిన ఒకటి లేదా రెండు రోజుల్లో బ్యాంకు ఎకౌంట్ ల్లో నగదు జమ అవుతుండడంతో రైతుల కుటుంబాలలో పండగ వాతావరణం నెలకొందని ఎంపీపీ రామారావు తెలిపారు.ధాన్యం విక్రయించేందుకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయించడం జరుగు తుందన్నారు.అదే విధంగా కొను గోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించే రైతులకు 24 గంటల్లో బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలి పారు.రైతుల సంక్షేమమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి పంటలు పండించిన రైతులు ధాన్యం ను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు కోరారు.

## ఫోక్ సింగర్ ఉమాకి ఈటివివారి శ్రీదేవి డ్రామా కంపెనీ ప్రోగ్రాంలో అవకాశం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం నవగాం గ్రామానికి చెంది నటువంటి లావేటి చంద్రం నాయుడు కరుణల చిన్న కుమారుడు లావేటి ఉమామహేశ్వరరావు ఒకపక్క ఉద్యోగం చేసుకుంటూ మరోపక్క జానపదం మీద మక్కువతో, ఉద్యోగ రీత్యా సమయం లేనప్పటికీ కుడా జానపదం మీద మక్కువతో మిగిలిన సమయంలో కష్టపడి పలు పాటలు పాడి ఒక మంచి సింగర్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు... ఆయన పాడిన పాటల్లో నాయుడు కాదు అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.. శ్రీదేవి డ్రామా కంపెనీలో షోలో వెళ్లడం చాలా ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేసారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులుకు అవగాహన

**– దోనుబాయి ఎస్ఐ మస్తాన్ రావు**



**సీతంపేట నవంబర్ 30 మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలకు పాల్పడరాదని దోనుబాయి ఎస్ ఐ మస్తాన్ రావు హితవు పలికారు. సంకల్పం లో భాగంగా ఆదివారం దోనుబాయి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తో అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ లు ధరించాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని, శక్తి హెల్త్ టీం పై పిల్లలు కు వివరించారు. ర్యాలీలో దోనుబాయి హెచ్ ఎం సుకుమార్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీఎన్జీవో కురుపాం యూనిట్ అధ్యక్షులుగా ప్రకాష్ రావు

**– అభినందించిన జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్ తదితరులు – ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి ప్రకాష్ రావు**



**గరుగుబిల్లి, నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఆఫీసర్గా పనిచేస్తున్న ఎస్ ప్రకాష్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుపాం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికల అధికారులుగా జొన్నాడ విక్టర్, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా ఎస్ దుర్గా ప్రసాద్ లు వ్యవహరించారు.అయితే కురుపాం తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రి యలో భాగముగా సుమారు 520 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారు.సభ్యులందరి ఏకాభిప్రా యంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారులు జొన్నాడ విక్టర్, దుర్గాప్రసాద్ లు ప్రకటిం చారు. ఈమేరకు అధ్యక్షులు గా ఎస్ ప్రకాష్ రావు (మెడికల్ డిపార్ట్మెంట్), కార్యదర్శిగా ఏ వెంకట నాయుడు(పంచాయితీ కార్యదర్శి), కోశాధికారిగా ఏ సాంబశివరావు (ఇరిగేషన్ శాఖ),అసోసియేట్ ప్రెసిడెంట్ గా గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యుడిసిగా పని చేస్తున్న బి.సంతోష్ గుణకరరావు (మెడికల్ డిపార్ట్మెంట్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్ కళ్యాణి (సబ్ రిజిస్టర్ ఆఫీస్), వైస్ ప్రెసిడెంట్గా ఏమురళీ కృష్ణ (మెడికల్ డిపార్ట్మెంట్), ఏసత్యనారాయణ (పంచాయతీరాజ్ శాఖ),బి ఎల్ ప్రకాష్ (పంచాయ తీరాజ్ శాఖ),యు శోభారాణి (హాస్టల్ వెల్ఫేర్),రష్మిత (ఇంజనీరింగ్ అసిస్టెంట్),జాయింట్ సెక్రటరీ గా టి అనిల్ ప్రేమ్ కుమార్ (అగ్రికల్చర్), పి మహేంద్ర (రెవిన్యూ శాఖ), ఏ సావిత్రి (జి ఎస్ డబ్ల్యు ఎస్), టి రూప (సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్) తది తరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.ఈసందర్భంగా నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధి కారుల సంఘం కురుపాం తాలూకా యూని ట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్ ప్రకాష్ రావును జిల్లా అధ్యక్షులు జి వి ఆర్ ఎస్ కిషోర్ అభినందిం చారు.అనంతరం నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షులు ఎస్ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పర్యావరణం పరిరక్షించేందుకు మొక్కలు నాటాలి

**– సుంకి పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర – ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.దీప్తి**









**గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** పర్యావరణం పరిరక్షించేందు కుగాను పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని మండల పరిధిలోని సుంకి గ్రామ పంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని సుంకి గ్రామ పంచాయతీలో డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం మరియు ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో పాటు పరిసరాలు పరిశుభ్రం చేశారు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో మామి డి, పనస, సీతాఫలం, జామ, నేరేడు తదితర రకాల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ రవీంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా చుట్టూ కంచెను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.డాక్టర్ వైయ స్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు ఉద్యాన కళాశాల విద్యా ర్థులు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టడం పట్ల విద్యార్థులను అభినందించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి దీప్తి మాట్లాడుతూ రైతులు విధిగా భూసార పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు.భూసార పరీక్షలు చేయించడం వల్ల ఎంత మేర ఎరువులు వినియోగించాలో భూమికి ఏరకమైన పోషకాలు అందించాలో తెలుస్తుందన్నారు.అదే విధంగా పంట దిగుబడి పెరగడంతో పాటు సాగు ఖర్చు తగ్గుతుందన్నా రు.వయ్యారి భామ కలుపు మొక్క లు వల్ల చర్మవ్యాధులు,శ్వాస కోస వ్యాధులు, కంటి సమస్యలు వస్తా యన్నారు.పలు అంశాలపై చిత్ర రూపంలో చార్టులను తయారు చేసి విద్యార్థులకు వివరించడం జరిగింద ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి దీప్తి వెల్లడించారు.జాతీయ సేవా పథకంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో విద్యార్థులు పరిస రాలు పరిశుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ను వేశారు.ఈకార్య క్రమంలో అధ్యాపకులు ఆర్ పూర్ణ చైతన్య, ఎన్ ఝాన్సీ రాణి, ఎం మారుతి, ఎం శంకర్, బి సురేష్, ఎం భూషణ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు**



**గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించడంతోపాటు ఆటల పోటీల ను నిర్వహించారు.ఈసందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడు తూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదన రావు తెలిపారు.ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనలు మేరకే ధాన్యం సేకరణ చేయాలి

## – మిల్లర్ల దోపిడీని అధికారులు నియంత్రించాలి – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ ధాన్యం అమ్మకం ముమ్మరంగా సాగుతున్న దశకు చేరుకున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న మిల్లర్లంతా రైతులను దోపిడీ చేయటానికి కావలసిన నిర్ణయం చేసుకొని క్వింటాకి 5 కేజీలు అదనంగా దింపుడు కూలి కావాలని పేచి పెడుతూ రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందని రైతుల వద్ద తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వం ఏదైతే నిబంధన ప్రకారం మద్దతు ధర ప్రకటించిందో అది అమలు చేసుకోవటానికి రైతులు ఐక్యం కావాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. పాలకొండ,వీరఘట్ట మండలాల్లో గ్రామాల్లో ఉన్న రైతుల ఇబ్బందులను కల్లాలుకెళ్ళి తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా వీరఘట్టం మండలం చలివేంద్రి,నర్సిపురం గ్రామాలలో రైతులుకు మిల్లర్లు డంక భాజయించి 84 కేజీలు మరియు దింపుడు కూలీ పేరుతో పది రూపాయలు ఇస్తేనే ధాన్యం తీసుకుంటామని నిబంధనలతో మాకు సంబంధం లేదని తేల్చి చెప్తున్నారని గ్రామాలలో ఉన్న వ్యాపారస్తులు చెప్తున్న విషయాన్ని రైతులు మా దృష్టిలోకి తీసుకొచ్చారు.

ప్రభుత్వం మద్దతు ధర పొందేందుకు ఎవ్వరిని సంప్రదించొద్దు అంటున్న మిల్లర్లకు మాత్రం ఇది వంట పట్టడం లేదని దీనికి కారణం వారు చెప్పినట్టుగా అవుతుంది అనే ధీమాతో రైతులను దోపిడీ చేయడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో రైతుల పక్షాన క్షేత్రస్థాయి నుంచి ఉద్యమం చేయడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిద్ధమవుతుందని అప్పల నాయుడు తెలిపారు. రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించే వరకు రైతు పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉంటుందని ఆయా గ్రామాలలో రైతులకు భరోసా ఇచ్చారు. అవసరం వస్తే రైతులు మిల్లర్ల దోపిడీకి వ్యతిరేకంగా నిలబడాలని ఆ విధంగా ప్రభుత్వ మద్దతు ధర సాధించుకోవాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బొత్స గౌర్నాయుడు ఆయా గ్రామాల రైతులు మజ్జి కృష్ణారావు,టంకాల శ్రీనివాసరావు, గర్భాన దుర్గారావు, గర్భన తవిటి నాయుడు, గొట్టాన సత్యం నాయుడు, రాజాన రాజారావు,సాదు గోవిందసాదు, దణపతి వెంకట నాయుడు,పడాల సత్యనారాయణ, కర్రీ స్వామి నాయుడు,సాదు ఉమామహేశ్వరరవు, దణపతి శేఖర్, బెవర సింహాచలం, వారాడ శంకరరావు,నీలాపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 67 లక్షల మంది రైతులుకు అన్నదాత సుఖీభవ

## – రైతుజీవన విధానంలో మార్పు రావాలి – పూర్వం రైతుల గురించి చక్కగా వివరించిన మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ 67 లక్షల మంది రైతులు లబ్ది పొందారని రాష్ట్ర గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి వెల్లడించారు. ఆదివారం నాడు పాచిపెంట మండలం కోనవలస గ్రామంలో రైతన్న కోసం అనే కార్యక్రమంలో భాగంగా ఆమె గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆమెకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఘన స్వాగతం పలికారు. అనంతరం సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సంక్షేమంగా ఉండడానికి చంద్రబాబు నాయుడు ఏటా ఇరవై వేల రూపాయలు మూడు దపాలుగా అందిస్తున్నారని రైతులను ఆదుకుంటున్నారని ఆమె ప్రసంగించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల రైతులకు డబ్బులు పడకపోతే వారి వివరాలు అధికారులకు తెలియచేయాలని వెంటనే వారికి డబ్బులు పడేవిధంగా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రైతులు గతం కంటే ఇప్పుడు రసాయనక ఎరువులు మాయలో పడి సేంద్రీయ ఎరువులు వాడకం తగ్గించి ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని ఆమె సభాముఖంగా ఆవేదన చెందారు. ప్రభుత్వం అందిస్తున్న నానో ఎరువులు కూడా రైతులు సక్రమంగా వాడకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన చెందారు. గతంలో పశువులపెంట,గత్తం వేసి పంటలు పండించే రైతులు జీవన విధానంలో మార్పులు రావాలని మరల పాత పద్ధతులు అవలంబించి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పూర్వం వ్యవసాయం ప్రస్తుత వ్యవసాయం సాగు పద్ధతులు గురించి క్షున్నంగా రైతులకు తెలియజేశారు. ఆ మార్పుల కోసమే ప్రస్తుతం గోకులాలు ఏర్పాటు చేసి పూర్వవైభవాన్ని తేడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పాచిపెంట మండలానికి 200 గోకులాలు మంజూరు చేశారని ఆమె వివరించారు. భూసారం మెరుగు గురించి ఆమె చక్కగా రైతులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోపే వారికా ఎకౌంట్లో డబ్బులు పడుతున్నాయని, సంక్షేమ పథకాల్లో భాగంగా డిసెంబర్ 1వ తేదీన పెన్షన్ పంపిణీ జరుగుతుందని భారత దేశంలో 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని కొనియాడారు. మహిళలకు బస్సు పథకం ప్రవేశపెట్టి ఏటా 400 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగిందని ఆమె వివరించారు. సాలూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, తాను పార్టీలకతీతంగా రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామని రహదారుల నిర్మాణానికి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలు వెచించామని తెలిపారు.

**మీరే నాబలం..ఎవరికీ భయపడను :** తనకు ప్రజల్లో వస్తున్న మంచి పేరుచూసి ఓర్వలేని కొంతమంది ముసుగు దొంగలు,కుట్ర దారులు, నాపై నా కొడుకు పై తప్పుడు కంప్లైంట్ లు చేస్తున్నారని చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి సంధ్యారాణి బహిరంగ సభలో కుట్ర దారులనుద్దేశించి ఛాలెంజ్ చేశారు. ప్రజల్లో నాకు బలం ఉంది నేను ఎవరికీ భయపడేది లేదన్నారు. ప్రజా తీర్పు శిరస్సు వంచుతానని తప్పుడు ఆరోపణలు పట్టించుకోనని మాపై కంప్లైంట్ చేసిన వారి కుట్రలు బట్టబయలు చేస్తామని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామని త్వరలో నిజాలు బయట పడతాయని తెలియజేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఏఎంసీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళని అన్నారు. ఆమె నాయకత్వంలో గిరిజన అభివృద్ధి రహదారులు, మిగతా సంక్షేమ పథకాలు చక్కగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆమెపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు సెల ఆమెపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు చెల్లవని, తాటాకు చెప్పుళ్ళకి సింహం సంధ్యారాణి బెధరదన్నారు. ఈ కార్యక్రమానికి పాచిపెంట మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్,వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతి రావు, ఎంపీడీవో పాత్రో, తాసిల్దార్ రవి, ఎంఈఓ సతీష్, సిడిపిఓ అనంతలక్ష్మి, మక్కువ మండల పార్టీ అధ్యక్షులు వేణు, సాలూరుపట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మది తిరుపతిరావు, పరమేశు, పీకోనవలస స్థానిక నాయకులు కొట్టాడ తిరుపతిరావు, శంకర్రావు, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు రైతు అన్నలు మహిళ రైతులు హాజరయ్యారు.

# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై ర్యాలీ

## – వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీతోపాటు మానవహారం కార్యక్రమం, సదస్సు నిర్వహించడం జరుగుతుందని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఈకార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని డాక్టర్ తిరుమలప్రసాద్ కోరారు. ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. హెచ్ ఐవిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదే విధంగా సమగ్ర అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

# ఆధునిక తెలుగు వైతాళికుడు గురజాడ

## – జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి





**పార్వతీపురం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** తెలుగు సాహిత్యంలో నవయుగానికి నాంది పలికిన మహాకవి, యుగకర్త గురజాడ అప్పారావు 110వ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని విద్యార్థినులతో గురజాడ అప్పారావు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు వేయించారు. కలెక్టర్, విద్యార్థినులు గురజాడ అప్పారావుకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషలోని నిర్దిష్టమైన అక్షర స్వరూపం గురించి, దానిని సరళంగా, అందంగా ఉపయోగించాల్సిన ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. తెలుగు భాషలో ప్రతి అక్షరానికి నిర్దిష్టమైన ఉచ్చారణ ఉంటుందని, దీనిని ఇతర భాషల్లోని ఉచ్చారణ లోపాలతో పోల్చారు. ప్రతి ఒక్కరూ అందమైన తెలుగు భాషను మరింత అందంగా, స్పష్టంగా మాట్లాడాలని పిలుపునిచ్చారు. ?నేడు తెలుగులో కథలు, కవితలు సరళంగా, సులభంగా అర్థమయ్యేలా ఉండటానికి గురజాడ అప్పారావే ఆద్యులని కీర్తించారు. సంగీత జ్ఞానం లేకపోయినా, అక్షరాలను ఎంత సేపు ఉచ్చరించాలి, ఏ స్వరంలో పాడాలి అనే ప్రాథమిక విషయం తెలిస్తే చాలు, పాటలు పాడవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రాంథిక భాష నుండి సరళమైన వాడుక భాషలోకి కథ, కవిత్వాన్ని తీసుకొచ్చిన గురజాడ అప్పారావు గొప్పతనాన్ని కొనియాడారు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ అర్థమయ్యే వ్యవహారిక భాష (మాట్లాడే భాష) ను సాహిత్యంలోకి తీసుకురావడానికి గురజాడ అప్పారావు చేసిన కృషిని కొనియాడారు. గురజాడ చూపిన మార్గమే నేటి తెలుగు సాహితీ ప్రస్థానానికి దిక్సూచని, కేవలం గ్రంథాలలోనే కాకుండా, సామాన్య ప్రజల నోటి భాషలో సాహిత్యాన్ని అందించాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తోందని జేసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సాహిత్య అభిమానులు, కవులు నారం శెట్టి ఉమామహేశ్వర రావు, పులఖండం చక్రధర శర్మ, మంచిపల్లి శ్రీరాములు ఉన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినులు కన్యాశుల్కంలో ఒక సన్నివేశాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గురజాడ అప్పారావు సామాన్యుడికి కూడా అర్థమయ్యే వ్యవహారిక భాషను సాహిత్యంలోకి తీసుకురావడానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్ కుమార్ , మెప్మా పిడి కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజు, డివిఇఓ నాగేశ్వరావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# విజయనగరం చేరిన ఓయాసిస్ జనని యాత్ర

**- సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి మరో ముందడుగు**

**- ఉచిత కన్సల్టేషన్లు, ఉచిత ఫెర్టిలిటీ పరీక్షలు, శాస్త్రాధారిత మార్గదర్శకాన్ని నేరుగా ప్రజలకు అందించే దేశవ్యాప్త ఉద్యమం**

**విజయనగరం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర విజయనగరం చేరింది. టైర్ I, II, III ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ పి స్టేట్ తూరుపు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పాలవలస యశస్వి గారు, హాజరై, ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని



యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత AMH పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. విజయనగరం తర్వాత ఈ జనని యాత్ర పిఠాపురం, తుని, అనపర్తి ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్య అతిథి ఎ పి స్టేట్ తూరుపు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పాలవలస యశస్వి గారు .

# పిఆర్ టియు ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ టెస్ట్ నిర్వహణ




**సరుబుజ్జిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించడం వలన వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి అవకాశం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల లక్ష్మీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ టెస్ట్ ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు డిసెంబర్ లో జరగబోయే పరీక్ష కు మోడల్ పరీక్షను ఆమదాలవలస నియోజకవర్గం స్థాయిలో నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. ఈ మోడల్ పరీక్షకు 510 విద్యార్థులు హాజరైనట్లు పి ఆర్ టి యు యూనియన్ నాయకులు బొడ్డేపల్లి గోపి, కె.రామకృష్ణ, వి. గోపికృష్ణ, బి.సుధాకర్, సంతోష్ తెలిపారు. మోడల్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఆమె నేత్రాలు సజీవం

**శ్రీకాకుళం, నవంబర్ 30, మేజన్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఏ. పి హెచ్. బి కాలనీ కి చెందిన పి. సుధారాణి 65 సంవత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు(భర్త-పి. ఎ. ఉమా మహేశ్వరరావు (రిటైర్డ్ రెవిన్యూ ఆఫీసర్), కొడుకు -అప్పారావు (అడ్వకేట్) కూతురులు -ఎమ్. శ్యామల కుమారి, టి. కమలకుమారి) వలసయ్య రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు కి తెలియజేసారు.



మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత, చిన్ని కృష్ణ ల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ %దీ%.మల్లేశ్వరరావు , ట్రెజరర్ k.దుర్గా శ్రీనివాస్ గారు మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

# శ్రీకాకుళం నుండి విజయవాడ మార్గంలో తిరిగే ఇంద్రా ఎ/సి బస్సు ఛార్జీల్లో 20% తగ్గింపు

**శ్రీకాకుళం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం - విజయవాడ మార్గంలో నడిపే ఇంద్రా ఎ/సి బస్సుల ఛార్జీలను 20 శాతం మేర తగ్గించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి, సి.హెచ్. అప్పలనారాయణ ప్రకటించారు. ఈ తగ్గింపు ప్రయాణికులకు మరింత సరసమైన, అందుబాటులో ఉండే ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో చేపట్టబడిందని పేర్కొన్నారు. - ప్రారంభ తేదీ: 01 డిసెంబరు, 2025 నుండి 31 డిసెంబరు 2025 వరకు అమలులో ఉంటుంది. - ప్రయాణికులకు



ప్రయోజనం: ప్రస్తుత ఛార్జీ ?.928 నుండి ?.743 (20% తగ్గింపు) అవుతుంది. - సేవా వివరాలు: శ్రీకాకుళం నుండి ప్రతి రోజు సాయంత్రం గం.06:00 లకు (సర్వీసు నెం.2967), విజయవాడ నుండి ప్రతి రోజు రాత్రి గం.07.15 లకు (సర్వీస్ నెం .2968) బస్సులు బయలుదేరుతాయి. జిల్లా ప్రజా రవాణా అధికారి ఈ తగ్గింపును ప్రయాణికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని చేస్తున్నట్లు తెలియజేసారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సురక్షితమైన ప్రయాణాన్ని అనుభవించాలని పేర్కొన్నారు.

# నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ గఫూర్

**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సీపట్నం టౌన్ సిఐ**

**నర్సీపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ గఫూర్, ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు . నుమర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నంలోని స్పీకర్ గారి నివాసంలో జరిగిన ఈ భేటీలో



సిఐ గఫూర్ స్పీకర్ గారికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై కాసేపు చర్చించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని స్పీకర్ ఈ సందర్భంగా సిఐకి సూచించారు. పట్టణ పోలీస్ స్టేషన్లో నూతనగా బాధ్యతలు స్వీకరించిన సిఐ గఫూర్ ను సబ్ ఇన్స్పెక్టర్లు ఉమామహేశ్వరరావు. రమేష్ పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# బిజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శికి ఘన సన్మానం



**టెక్కలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అన్నెపు ఉమామహేశ్వరరావు కి నూతన బాధ్యత వచ్చినందుకు టెక్కలి బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ మరియు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి బాబ్జి పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీలో కార్యకర్తల శ్రమను గుర్తించి ప్రతి ఒక్కరికి అర్హులైన పదవులును అందజేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు అడుగులు వేయాలని, ఉమామహేశ్వరరావు కి ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకొని, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను రైతన్నలకు అవగాహన కల్పిస్తూ వారికి అండగా ఉండాలని తెలిపారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నా శ్రమను గుర్తించి నాకు ఇచ్చిన ఈ పదవి బాధ్యతలను స్వీకరించి సక్రమంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, పార్టీని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయనకు బిజెపి నాయకులు కార్యకర్తలు దుస్సాల్వతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ నడుపు లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరీ నరేంద్ర, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు, పెట్ట రామ్మోహన్రావు, దూపాన కామేశ్వర్ రెడ్డి,బాబురావు, కృష్ణవేణి మల్లేశ్వరరావు, నాగేంద్ర, మెట్ట తిరుమల్ రావు, చింతాడ చిన్నారావు, చింతాడ శ్రీను, ఆరీ వెంకటరమణ, నియోజవర్గం సంతబొమ్మాలి మండల అధ్యక్షులు దేపల్లి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న జేబీటీ చిన్నారుల ప్రదర్శన

**సారవకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సారవకోట మండలం అవలింగి జేబీటీ కాన్వెంట్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో (ఇంగ్లీష్ అక్షరాల్లో )హెచ్ఐవి అక్షరాలలో కూర్చునే విధంగా పాఠశాల వ్యవస్థాపకులు ఏర్పాటు చేశారు. తోటి విద్యార్థుల తో పాటు గ్రామ ప్రజలు చిన్నారులు హెచ్ఐవి ఆకారంలో కూర్చునే అక్షరాలను తిలకించి ఆనంద పరవస్తులయ్యారు. పాఠశాల వ్యవస్థాపకులను ఈ సందర్భంగా అభినందించారు.



## తిమ్మరాజుపేటలో పౌర హక్కుల దినోత్సవం



**మునగపాక, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో దళితవాడలోని పౌర హక్కులపై మండల తహసీల్దార్ పి సత్యనారాయణ అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అన్నారు, అలాగే ఎస్ ఐ. పి. ప్రసాదరావు మాట్లాడుతూ సైబర్ నేరలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితు వ్యక్తుల పట్ల, అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బిమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, బివి రమణ, తదితరులు పాల్గొన్నారు

## శక్తి యాప్ అవగాహన కార్యక్రమం...



**నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం యారబాడు గ్రామంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామస్తులకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో శక్తి యాప్ రూపొందించిందని, ఆపద సమయంలో పోలీసు రక్షణ వెంటనే అందుతుందని హెచ్ సి గిరిధర్ తెలియజేశారు. చరవాణిలో శక్తి యాప్ ఉంటే పోలీస్ రక్షణ ఉన్నట్టే అని తెలియజేశారు. టెక్కలి ఎస్సై 2, ఉమెన్ పి సి యశోద, శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు. అన్ని రకాల పోలీస్ సేవలకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని, ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందిస్తుందని, 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు చేరుకుంటారని వివరించారు. అన్ని రకాల ప్రమాదాలకు, అన్ని రకాల పోలీసు అవసరాలకు శక్తి ఉపయోగించవచ్చునని తెలియజేశారు. సర్పంచ్ వై.రమేష్, ఎంపీటీసీ యస్. పాపినాయుడు పాల్గొన్నారు

## మత్స్యకారుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం

**- మత్స్యకారుడి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేసిన అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం పెద్ద గనగలవానిపేట పంచాయతీ,పుక్కల్ల పేటకు చెందిన మత్స్యకారుడు తోటయ్య సముద్రంలో వేటకు వెళ్లి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఘటన వివరాలు మత్స్యశాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న ఆయన, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించేందుకు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## నియోజకవర్గ గ్రిగ్స్ పోటీలకు శ్రీముఖలింగం



**జలుమూరు, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం విద్యార్థులు గ్రిగ్స్ పోటీలలో తన సత్తా చాటారు. గత రెండు రోజులుగా మండల స్థాయిలో ఏపీ మోడల్ స్కూల్, కరవంజి లో గ్రిగ్స్ పోటీలుకు 12 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జూనియర్ బాలురు విభాగంలో కబాడీ కోకో ఆటలలో ప్రథమ స్థానం, వాలీబాల్ ఆటలో ద్వితీయ స్థానం పొందగా, అదేవిధంగా సీనియర్ బాలికల విభాగంలో కబాడీ ఆటలో ద్వితీయ స్థానాలను కైవాసం చేసుకుని డిసెంబరులో నిర్వహించబోయే నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి హరికృష్ణ పేర్కొన్నారు. తమ గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్న గారు సతీష్ విద్యార్థులకు గ్రిగ్స్ పోటీలలో తమ సత్తా చాటినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు, దాసు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## అరకులోయలో వీకెండ్ సందడి

**- మ్యూజియంలో క్యూ కట్టిన పర్యాటకులు**




**అరకులోయ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన అంద చందాల అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలు గిరిజన సంస్కృతి మ్యూజియం,మాడగడ మేఘాలకొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. వీకెండ్ కావడంతో వేల సంఖ్యలో సందర్శకులు అరకులోయకు చేరుకుని మాడగడ మేఘాలకొండ, గిరిజన సంస్కృతి మ్యూజియం,పద్మాపురం కొత్తవలస ఉద్యానవన కేంద్రాలు,రణజిల్లెడ జలపాతం వంటి పర్యాటక కేంద్రాలను సందర్శించారు.దీంతో సందర్శిత ప్రాంతాలన్నీ మునుపెన్నడూ లేని విధంగా రద్దీగా మారాయి.వేల సంఖ్యలో పర్యాటకులు అరకులోయకు తరలి రావడంతో మాడగడ సన్రైజ్ పాయింట్ వద్ద కిలోమీటర్ల దూరం వరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.దట్టమైన పొగ మంచు మధ్య అరకులోయ పరిసరాల్లోని సహజ ప్రకృతి అందాలను వీక్షించేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు క్యూ కట్టారు. ముఖ్యంగా మాడగడ సన్రైజ్ పాయింట్ వద్ద పర్యాటకులు ఆట,పాటలతో,దింస్సా నృత్యాలతో సందడి చేశారు. అదేవిధంగా మేఘాలకొండ అందాలను తిలకించేందుకు పర్యాటకులు వేకువ జాము నుండే ఉత్సాహం చూపడంతో సన్రైజ్ పాయింట్ వద్ద సందర్శకుల కోలాహలం కనిపించింది.కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ ఏర్పడడంతో మేఘాలకొండ వద్దకు వెళ్లేందుకు పలువురు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇదిలా ఉండగా గిరిజన సంస్కృతి మ్యూజియంకు ఒకే ఒక రోజు ఆదివారం సుమారు మూడు వేల మంది పర్యాటకులు సందర్శించినట్టు గణాంకాలు చెబుతున్నాయి.వేలాదిమంది పర్యాటకులు మ్యూజియంలో పొందుపరిచిన ఆదివాసీల పురాతన కళాకృతులు తిలకించడంతో సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలకు పైగా ఆదాయం వచ్చినట్టు గిరిజన సంస్కృతి మ్యూజియం నిర్వాహకులు గణపతి నాయుడు,శారద విలేకరులకు తెలిపారు.కాగా గిరిజన సంస్కృతి మ్యూజియం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం సందర్శకుల వినోదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దింస్సా నృత్యం పర్యాటకలను అలరించింది.

## టాలెంట్ టెస్ట్ ఉద్యోగార్థులకు మేలు !

**- ఈఆర్‌సీఎస్‌ఏసీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ**



**అనకాపల్లి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** పోటీ పరీక్షలకు ముందు టాలెంట్ టెస్ట్లు రిహార్సల్స్ వంటివని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ (ఈఆర్‌సీఎస్‌ఏసీ) సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ఏఎల్‌పీ (అసిస్టెంట్ లోకో పైలెట్) పోస్టులకు శ్రీధర్స్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన టాలెంట్ టెస్ట్‌కు హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉద్యోగ సాధనలో అభ్యర్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, పరీక్షల భయాన్ని పోగొట్టడానికి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందని, తద్వారా సమయపాలన, ఒత్తిడిలో నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని అభ్యర్థులు అంచనా వేయవచ్చున్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు తదుపరి దశలో శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా శిక్షణ, స్టడీ మెటీరియల్, స్టడీ హాలు, లాబ్ సౌకర్యాలను కల్పింస్తుందన్నారు. టాలెంట్ టెస్ట్ పరీక్షా ఫలితాలు డిసెంబర్ 2న విడుదల అవుతాయన్నారు. ఉత్తమ ప్రతిభను ఎంపిక చేయడం లక్ష్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా టాలెంట్ టెస్ట్లు నిర్వహించడం అభినందనీయమని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్స్ సీసీఇ సమన్వయకర్త కింగవ మనోజ్‌కుమార్, నర్సీపట్నం, యలమంచిలి, అచ్యుతాపురం, చోడవరం, అనకాపల్లి, ఇంకా జిల్లా నలుమూలల నుంచి అభ్యర్థులు పాల్గొన్నారు.

## మారేపల్లిలో తెదేపా నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**- కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం**

**- టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కిల్లి గోవింద**



**దేవరాపల్లి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ మారేపల్లి గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, బూత్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు, యువత పాల్గొన్న సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ?ఈ సందర్భంగా గ్రామ కమిటీ పునర్వ్యవస్థీకరణపై చర్చించి, పార్టీ సిద్ధాంతాలపై నిబద్ధత కలిగిన క్రియాశీలక సభ్యులను నూతన కార్యవర్గంగా ప్రకటించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కిల్లి గోవింద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కళ్ళ శ్రీనివాసరావును కార్యనిర్వాహక కార్యదర్శిగా, పెనగంటి అప్పారావు, కిల్లి సన్యాసినాయుడులను గ్రామ పార్టీ కార్యదర్శులుగా, రొంగలి పెంటయ్యను కోశాధికారిగా ఎంపిక చేశారు. వీరంతా పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగినవారే కావడం గమనార్హం.?ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న పనులను, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీని గ్రామ స్థాయిలో పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత..



**నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, మబగాం స్వగృహంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు.సారవకోట మండలం, బుడితి గ్రామానికి చెందిన నిక్కు సన్యాసిమ్మకు అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు కోసం 18819/- (పద్దెనిమిది వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు),జలుమూరు మండలం, వెలుసోధ గ్రామానికి చెందిన గురువు స్వాతి అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చుల కోసం 30000/- (ముప్పై వేల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయింది.

## తాళ్లవలస లో డయేరియాతో ఒకరు మృతి

### – టెక్కలి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులు

**సంతబొమ్మాళి, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలి ఒకరు మృతి చెందారు. ఈ వ్యాధి బారిన పడి పలువురు రోగులు టెక్కలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత రాత్రి తాళ్లవలస గ్రామంలో పలువురికి డయేరియా వ్యాధి సోకడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి



చికిత్స కోసం తీసుకువెళ్లారు. వీరిలో మార్పు చిన్నారావు (72) అనే వ్యక్తి టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 4 గంటలకు మరణించాడు. అలాగే గున్న రుద్రమ్మ, గున్న పాపారావు, సీపాన కొండయ్య, చల్ల రాములు ప్రస్తుతం టెక్కలి ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా, కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న బండారు గోవిందరావు అనే వ్యక్తి ప్రస్తుతం శ్రీకాకుళం రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే దండుగోపాలపురం ప్రాథమిక కేంద్రం డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామం లో పర్యటించి వివరాలు సేకరించారు. ఇంటింటా తిరిగి వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయకుర్ వర్మ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మహేష్ ఆధ్వర్యంలో సిబ్బంది మంచినీటి బావుల్లో నీటిని సేకరించి టెస్టింగ్ చేపించారు. మంచి నీటి బావులలో క్లోరినేషన్ చేశారు. అలాగే వీధులలో మురికి కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

## కళింగ వైశ్య సంఘ ప్రతినిధులను సన్మానించిన కేంద్రమంత్రి...



**నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ఆదివారం క్యాంప్ కార్యాలయంలో కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్గా నియమింపడిన బోయిన గోవిందరాజులు, రాష్ట్ర డైరెక్టర్ జామి వెంకట్రావు, ఇతర వైశ్య ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోయిన గోవిందరాజులను రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ జామి వెంకట్రావును కేంద్రమంత్రి రామ్మోహన్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్పొరేషన్ ద్వారా వైశ్య కుల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు..

## లోవోల్టజ్ సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ శిరీష

### – మాకవరపాలెంలో 63 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ అల్లంపల్లి శిరీష



**నర్సీపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మెయిన్ రోడ్డు మరియు 9.10.11 వార్డులలో తీవ్ర వోల్టేజ్ సమస్యలతో బాధపడుతున్న గ్రామస్తులు ఎలక్ట్రికల్ ఏఈ దృష్టికి విన్నవించారు. ఈ సమస్యను సర్పంచ్ అల్లంపల్లి శిరీష స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి లోవోయ్ కేజీ సమస్య పరిష్కరించాలని కోరగా స్పీకర్ అయ్యన్న ఆదేశాలతో వెంటనే ఏ ఈ బాలకృష్ణ తో మాట్లాడి 63 కే వీ ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశం ఇవ్వడమైనది. వారి ఆదేశాల మేరకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీనితో మెయిన్ రోడ్ లో మరియు తొమ్మిది పది పదకొండు వార్డులో వోల్టేజ్ సమస్యలకు తెరపడింది.ఆదివారము 63 కే వీ ఏ ట్రాన్స్ఫార్మర్ సర్పంచ్ అల్లంపల్లి శిరీష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలం రాము , రుత్తల నాని, విశాఖ స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ ఏఈ బాలకృష్ణ . సబ్ స్టేషన్ సిబ్బంది,లైన్మెన్ నారాయణ , వెంకటరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షునిగా కిల్లి లక్ష్మణరావు...



**నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షునిగా కిల్లి లక్ష్మణరావు బిజెపి అధిష్టాన వర్గం నియమించింది. రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు పి వి యన్ మాధవ ఆధ్వర్యంలో, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి. కుమారాస్వామి ఆదేశాలతో, శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు “సిరిపురం తేజేశ్వరరావు ద్వారా ఈ నియామక ఉత్తర్వులు అందజేశారు. బిజెపి అధిష్టానం జిల్లా బిజెపి కిస్థాన్ మోర్చా అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించడం కిల్లి లక్ష్మణరావు సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి పని చేస్తానని ఆయన అన్నారు. జిల్లా పెద్దలు “పైడి. వేణుగోపాలం(రాష్ట్ర ఉపాధ్యక్షులు),” పూడి. తిరుపతిరావు (రాష్ట్ర అధికార ప్రతినిధి) “అట్టాడ. రవిబాజ్జీ , బిర్లంగి . ఉమామహేశ్వరరావు, సెవ్వాన. ఉమామహేశ్వరి జిల్లా బిజెపి నాయకులకు, కార్యకర్తలకు హృదయం పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## ఉపాధ్యాయురాలు పదవి విరమణ

### - ఘనంగా సత్కరించిన గ్రామస్తులు



**నందిగాం, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం ఆనందపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదవి విరమణ చేసిన ఉపాధ్యాయురాలు కనితి కమల, ఆదినారాయణ దంపతులను వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ పేరాడ తిలక్ నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆదివారం ఘనంగా సన్మానించారు. అనందపురంలో జరిగిన కార్యక్రమంలో కణితి కమల గారు విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనితి నారాయణమూర్తి ,రోణంకి బాబురావు,ఎంపీటీసీ సభ్యులు రోణంకి ధర్మారావు, క్రాంతి, కనితి కేశవరావు, కవిటి గోవిందు తదితరులు పాల్గొన్నారు

## పర్యాటకుల్ని దేవుళ్ళుగా భావించాలి



**అరకులోయ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** “పర్యాటకం”పై ఆధారపడి జీవిస్తున్న వారంతా పర్యాటకులను దేవుళ్ళుగా భావించాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం అన్నారు. స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం సమీపంలో వాయుపుత్ర మోటార్ యూనియన్ ట్యాక్సీ స్టాండ్ ను ముగ్గురు ప్రముఖ గిరిజన నాయకులు కలిసి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ పర్యాటకుల రాకపోకలతో వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తూ జీవనాన్ని గడుపుతున్న వారంతా వారి పట్ల మర్యాదగా మెలగాలన్నారు. జీవనాధారమైన సందర్శకులతో గౌరవంగా ఉంటూ,ఆప్యాయతతో పలకరిస్తూ వ్యాపారాలు చేసుకునే వారంతా పర్యాటకులను సాదరంగా స్వాగతం పలకడంతో పాటు ఘనంగా వీడ్కోలు చెబుతుండాలని ఆయన సూచించారు.అరకులోయను సందర్శించే పర్యాటకులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననాలు పొందాలని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం పేర్కొన్నారు.ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్,అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన అందచందాల అరకులోయ బ్రాండ్ ను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అరకులోయ పరిసర ప్రాంతాల్లోని సహజ ప్రకృతి అందాలను తిలకించేందుకు విచ్చేసే దేశ,విదేశీ పర్యాటకుల ప్రశంసలు పొందే విధంగా వ్యాపారులు మసలుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అద్దెలకు వాహనాలు నడిపే వాహన యజమానులు,డ్రైవర్లు సందర్శకుల పట్ల అమ్మర్యాదగా,దురుసుగా ప్రవర్తించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ ప్రాంతానికి విచ్చేసే పర్యాటకులను కుటుంబ సభ్యులుగా భావించి,వారిని ఆదరించి సకల సదుపాయాలు కల్పించి,వారి ఆదరాభిమానాలు పొందే విధంగా ప్రవర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సందర్శకులతో తగాదాలు పెట్టుకుని వారిపై దాడి చేసి అరకులోయకు ఉన్న పరువు ప్రతిష్టలను బజారుకు వీడ్చవద్దని ఆయన కోరారు.పర్యాటకపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న అరకులోయ పరిసర ప్రాంత ప్రజలందరూ మర్యాదస్తులనే భావన కలిగే విధంగా పర్యాటకుల పట్ల వ్యవహరించాలన్నారు. ప్రధానంగా వివిధ రకాల వ్యాపారాలు చేసే వారంతా ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని,ఆ కోణంలోనే వ్యాపారులంతా వ్యవహరించాలని ఎస్.దొన్ను దొర సూచించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్రస్థాయి గిరిజన సీనియర్ నాయకుడు పాంగి.రాజారావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్, దురియా.ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొరిబొరి.లక్ష్మి,తెలుగుదేశం పార్టీ నేతలు ఎల్. మహదేవ్,ఎల్బి.భీమరాజు, చందు పాడి,వాయుపుత్ర మోటారు యూనియన్ నాయకులు నాగార్జున, యాసిన్,ముఖీ.సాంబ, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది మేదర వీధిలో షెడ్డు నిర్మాణం



**బుచ్చయ్యపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది మేదర వీధిలో శారదా నది ఒడ్డున భక్తుల సౌకర్యార్థం రూ.3 లక్షలుతో షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం సంబంధి ప్రదేశాన్ని స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, తాను సంయుక్తంగా రూ.3లక్షలు తమ సొంత నిధులు వెచ్చించి షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే దిమ్మ నిర్మాణం పూర్తయింది అన్నారు. శారదా నదిలో స్నానాలు చేసే వారు శివలింగం వద్ద దీపారాధనలు చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే రాజు సహకారంతో వడ్డాది గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని డైరీ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, స్థానిక కూటమి నేతలు దొండా సన్యాసిరావు,గిరిబాబు, మాజీ ఉపసర్పంచ్ సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, కుబిరెడ్డి వెంకటరావు,సింగంపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి మారుపేరు కందుల

- అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు
- పదివేల మందికి చీరలు దుప్పట్లు పంపిణీ
- విందు భోజనాలు.. పసందైన కానుకలు
- ఘనంగా సత్కరించిన పీలా వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటీ, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘ సేవకులు ..జనసేన పార్టీ నాయకులు.. 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు దాతృత్వానికి మారుపేరుగా నిలిచారని జనసేన పార్టీ నాయకులు విశాఖ దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కొనియాడారు.. ఆదివారం కందుల నాగరాజు పుట్టినరోజు వేడుకలు నేరెళ్ల కోనేరు జంక్షన్ లో ఉన్న ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుట్టినరోజు వేడుకల్లో శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నగర మేయర్ పీలా శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిరుపేదలకు నిరంతరం సేవ చేయాలనే మంచి సంకల్పంతో కందుల అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.. పేదలకు అండగా నిలవడంతో పాటు తన పరిధి మేరకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శప్రాయాలుగా నిలుస్తున్నారన్నారు.. నిరుపేదలకు నిత్యవసరాలు.. తోపుడు బండ్లు.. నవవధువులకు నూతన వస్త్రాలు మంగళ సూత్రాలు.. అలాగే వివిధ రకాల శుభకార్యాలకు పట్టుచీరలు దేవాలయాలకు వివిధ రకాల వెండి.. బంగారు వస్తువులు ఇలా లెక్కలేనన్ని సహాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కందుల నాగరాజు కే దక్కుతుందన్నారు. సేవలకు చిరునామాగా నిలిచిన డాక్టర్ కందుల .భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని వీరు ఆకాంక్షించారు..32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ తన పరిధి మేరకు విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.. కులాలకు.. మతాలకు అతీతంగా దక్షిణ నియోజకవర్గం పరిధిలో సాయం కోరేవారందరికీ ఏదో ఒకటి చేయాలనే మంచి సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.. అలాగే తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ గా గెలిపించిన ప్రజల ఆకాంక్షల మేరకు తన వార్డు ను పూర్తిస్థాయిలో రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నట్లు నాగరాజు చెప్పారు.. ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని వాటిని కూడా పూర్తి చేసేందుకు సహకరించాలని అతిథులను కోరారు.

### 10,000 మందికి చీరలు..దుప్పట్లు పంపిణీ..

కందుల నాగరాజు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఈ ఏడాది అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.. ప్రధానంగా 10000 మంది నిరుపేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే తోపుడు బండ్లు అందజేశారు. అందరికీ విందు భోజనం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కానుకలు అందజేశారు.. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.. ఈ పుట్టినరోజు వేడుకలకు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించగా కెఎన్ఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు కందుల బద్రీనాథ్ కేదార్నాథ్ పలువురు కార్పొరేటర్లు.. మాజీ కార్పొరేటర్లు.వార్డ్ అధ్యక్షులు.. పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు.. అనేకమంది స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పాల్గొని కందుల నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే కందుల దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు..

# డిసెంబర్ 2న గీతం వేదికగా ఐఐసి ప్రాంతీయ సమావేశం




**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 30, మేజర్‌న్యూస్:** కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని ఇన్నోవేషన్ సెల్ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి)రాష్ట్ర స్థాయి ప్రాంతీయ సమావేశాన్ని డిసెంబర్ 2వతేదీన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ రీజనల్ మీట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, అధ్యాపకులు, ఎకోసిస్టమ్ ఎనేబ్లర్లు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ అంబాసిడర్లు పాల్గొనున్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఆవిష్కరణలు మరియు స్టార్టప్ సంస్కృతిని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాలలో ప్రాంతంలోని అనేక ఐ.ఐ.సి.సంస్థలు పాల్గొననున్నాయి. అలాగే ఈ సమావేశాలలో చర్చా వేదికలు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, స్టార్టప్ షోకేస్‌లు, ఆలోచనల సమర్పణలు, శిక్షణ సెషన్లు, అలాగే యువ ఇన్నోవేటర్లు మరియు సంస్థాగత బృందాలకు మార్గనిర్దేశం చేసే పరిజ్ఞాన పంచుకునే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్ హాజరవుతున్నారు. ప్రత్యేక అతిథులుగా డాక్టర్ బి. వి. ఆర్. మోహన్ రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ సీఈఓ శ్రీ సుధాకర్ పొటుకూచి,ఆర్ టీ ఐ హెచ్ విశాఖపట్నం సీఈఓ డాక్టర్ రవి ఈశ్వరపు, వాధ్వాని ఫౌండేషన్ (స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్) డైరెక్టర్ శ్రీ దయాకర్ ఎస్. మూర్తి పాల్గొంటున్నారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా విద్యా మంత్రిత్వ శాఖ ఎ.ఐ.సి.టి.ఇ. చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ బుద్ధ విచ్చేస్తున్నారు. అదనంగా, విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, ఎ.ఐ.సి.టి.ఇ.ఇన్నోవేషన్ ఆఫీసర్ శ్రీమతి సెల్వరాణి సెల్వకుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొంటున్నారు.ప్రాంతీయ సమావేశాలలో టెక్నాలజీ షోకేస్, విద్యార్థులు అధ్యాపకుల ఇన్నోవేషన్ మరియు స్టార్టప్ ఎగ్జిబిషన్‌లు, వై యా కె టీ ఐ ఐడియా మరియు ప్రోటోటైప్ ప్రదర్శనలు, ఐ ఐ సి పోస్టర్ ప్రెజెంటేషన్లు వంటి ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. "వోకల్ ఫర్ లోకల్" భావనను ప్రోత్సహించే స్వదేశీ ఉద్యమ్ బజార్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. పాల్గొనేవారు పరిజ్ఞాన పంచుకునే సెషన్లు, ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ప్రోగ్రామ్‌లు, మాస్టర్‌క్లాస్‌లు, మరియు ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల ప్యానెల్ మూల్యాంకనాల ద్వారా ప్రయోజనం పొందుతారు. యువ మనసులను ప్రేరేపించడం, సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడం మరియు భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఇన్నోవేషన్ %ం% స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడం ఈ రీజినల్ మీట్ ప్రధాన లక్ష్యం. ఈ జాతీయ స్థాయి కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం పట్ల గీటాం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) విశాఖపట్నం గర్వపడుతోంది. ఇన్నోవేషన్ ఆధారిత విద్య, పరిశోధన మరియు స్టార్టప్ వ్యవస్థాపకతను అభివృద్ధి చేయడంలో తన అంకితభావాన్ని మరోసారి రుజువు చేస్తోందన్నారు.

# ఉత్తరాంధ్ర ఆర్టిస్టుల సినిమా

### 'ఎవడి సినిమాకి వాడే హీరో'....13న విడుదల



ఎవడి సినిమాకి వాడే హీరో టైటిల్ తో విశాఖలో ఉత్తరాంధ్ర కళాకారుల చే నిర్మించిన చిత్రం విడుదలకు సిద్ధమయింది. డిసెంబర్ 13వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు చిత్ర నిర్మాణ ప్రముఖులు విలేకరుల సమావేశంలో తెలిపారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ పిపి భాస్కరరావు, ప్రొడ్యూసర్ దుగ్గివలస దివాకర్, సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి చిత్ర బృందంతో కలిసి ఆదివారం ఉదయం విజయ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విశాఖ వాసులకు దశాబ్దాలుగా పరిచయం ఉన్న పిపి భాస్కరరావు సారథ్యంలో ఈ చిత్ర నిర్మాణం చేసుకోవడం స్థానిక కళాకారులకు ఇందులో అవకాశం కల్పించడం అభినందనీయం అన్నారు. చిత్రం తప్పకుండా విజయవంతం అవుతుందని, కళాకారులంతా అద్భుతంగా నటించారని చిన్న సినిమాలను ఆదరించాలని ఫిలిం డైరెక్టర్ దుగ్గివలస దివాకర్ పేర్కొన్నారు. కళలకు పుట్టినిల్లు విశాఖ అని గతంలో విశాఖలో నిర్మించిన అనేక చిత్రాలు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులు సొంతం చేసుకున్నాయని ఈ చిత్రం కూడా తప్పకుండా విజయవంతం అవుతుందని సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి పేర్కొన్నారు. సమావేశంలో నటీనటులు మల్లిక, జానీ మాస్టర్, బుజ్జి, వీరేష్, రచయితలు ననరా వంశి ,సత్తివాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మురళి వ్యవహరించారు.

# ప్రసవ సమయంలో మాతృ మరణాలు సహించేది లేదు



**విశాఖ సిటీ, నవంబర్ 29, మేజర్‌న్యూస్:** గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో మాతృ మరణాలు సహించేది లేదని జిల్లా కలక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్ శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరీంధిర ప్రసాద్ అధ్యక్షతన శనివారం మాతృ మరణాల పై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్, రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. సమీక్ష సందర్భంగా స్త్రీల గర్భిణీ సమయంలో మరణాలు జరగకుండా చూడ వలసిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,సిబ్బంది పై ఉందని ఆయన ఆదేశించారు.కణితి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిదిలో ఒకటి నక్కవానిపాలెం పట్టణ ఆరోగ్యకేంద్ర పరిదిలో ఒక మాతృ మరణం జరిగినవాటిపై కలక్టర్ ఆరా తీశారు. ఇకపై మాతృ మరణాలు సంభవిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పదన్నారు. హై రిస్క్ గర్భిణీలు ప్రసవానికి వస్తే కాలయాపన చేయకుండా వెంటనే వైద్య సహాయం అందించాలని, అవసరమైతే కేజీహెచ్ కి లేదా విజీహెచ్ కి గాని రిఫర్ చేయాలన్నారు.ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఆడపిల్లలకు కౌమారదశ నుండి జరిగే మార్పులపై అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు గర్భాధారణ నుండి అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి టీకాలు, పోషకాహారం మొదలగు ఆరోగ్య సేవలను అందేటట్లు చూడాలని తెలియచేశారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు బర్త్ ప్లానింగ్ సక్రమంగా చేయాలని మరియు ఆయా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డా.శంకర్ ప్రసాద్, డిసిహెచ్ఎస్, ఏపీవీవీపి డా.ఉషాప్రసాద్, సూపరింటెండెంట్, నుండి డా.సౌమిని, డా.ఎన్.వి.సమత, విమెన్ హెల్త్ ఆఫీసర్, డా.రాదాకృష్ణ, డా.బి.శ్రీనివాసరావు, అనస్థీసియా, డా.షర్మిల, గైనకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, డా.టివిఎస్ నాయుడు, బ్లడ్ బ్యాంకు, డా.టి.అప్పారావు, ఎన్టీఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, శ్రీమతి ఎం.సత్యవతి, ప్రాధమిక, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.